www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
30.03.2024
సంపుటి:2 సంచిక: 169

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## 30 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నరు

- మేము గేట్లు తెరవకముందే తోసుకుని వస్తున్రు..
- బీఆర్ఎస్ దుకాణం బంద్.. పోటీ బీజేపీతోనే..
- ఆ బీజేపీ నుంచి కూడా 8 మంది రెడీ అంటున్రు..
- పార్టీ ఫిరాయింపులు మోడీ, కేసీఆర్ అలవాటు చేసిందే..
- కేసీఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకుంటున్నయ్
- యాదగిరిగుట్ట పేరు మార్చి మొదటి తప్పు చేశారు..
- వర్షం అంటే.. కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వర్షం..
- కేసీఆర్ అవినీతిని తవ్వేందుకు 20 ఏండ్లు పట్టొచ్చు
- మీడియా చిట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి కామెంట్స్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
లోక్ సభ ఎన్నికల ముందు ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. పదేండ్లు అధికారంలో ఉన్న గులాబీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఎదురుకావడంతో పలువురు కీలక నేతలు కాంగ్రెస్, బీజేపీల్లోకి జంప్ అవుతున్నారు. ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ఇంకా దాదాపు 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరే యోచనలో ఉన్నారని ఆర్అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 30 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలతో టచ్ లో ఉన్నారని, ఏ క్షణంలోనైనా పార్టీ మారే అవకాశం మిగతా 2లో

# అస్తిత్వ సంక్షోభంలో బీఆర్ఎస్!

## కాంగ్రెస్ ఆపరేషన్ స్వగృహతో కోలుకోలేని దెబ్బ

- ఎత్తి పోతల నేతలతో 'హస్తం' లో కళ..కళ..
- రాత్రికి రాత్రే కండువాలు మారుస్తున్న లీడర్లు
- పార్టీ మార్పులపై సవాళ్లు చేసినోళ్ల మెడలో.. తెల్లారితే మూడు రంగులో, కాషాయ కండువో..
- షాకుల మీద షాకులిస్తున్న బీఆర్ఎస్ నేతలు
- చెప్పిన మాటలు నిజం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఎంపీ ఎన్నికల వేళ హీటెక్కిన స్టేట్ పాలిటిక్స్

### కారు పార్టీని ఖాళీ చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
పాలిటిక్స్‌లో ఎలా విన్‌అయ్యామా అన్నది కాదు.. విన్‌అయ్యామా లేదా అన్నదే ఆల్టిమేట్. ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ కూడా అదే చేస్తోంది. కాంగ్రెస్సే కాదు.. ఆల్ పార్టీస్‌ది ఇదే లెక్క.. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ రిలీజయింది. వెంటనే కాంగ్రెస్ గేట్లు ఓపెన్ చేసింది. అంతే అధికారం లేకపోతే బతకలేని నేతలంతా క్యూ కట్టారు. కాంగ్రెస్‌లో విలీనమైపోతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి వస్తున్న నేతలకు లెక్కాలేదు. గులాబీ బాస్‌కు అత్యంత సన్నిహితులుగా పేరున్న వాళ్లు కూడా కూడా గాంధీ భవన్ సొంతిల్లు అంటూ పయనమవుతున్నారు. అయితే ఈ రాజకీయ కుటుంబాలు, కేసీఆర్‌కు అంటకాగిన వాళ్లు తమ వారసుల పొలిటికల్‌ప్రమోషన్స్‌లో భాగంగానే వాళ్ల వత్తిళ్లతో పార్టీలు మారుతున్నట్లు తెలుస్తోంది.

కష్టమొచ్చినా నష్టమొచ్చినా కేసీఆర్ వెంటే నడుస్తాం.. పార్టీ మారే ప్రసక్తే లేదు.. అసలు ఆ అవసరమే లేదు.. అంటూ పార్టీ మార్పు వార్తలపై స్పందిస్తూ పెద్ద పెద్ద సవాళ్లు చేస్తున్న నేతలే.. తెల్లారితే కాంగ్రెస్ కండువానో, కాషాయ కండువానో కప్పుకుని కనిపిస్తూ.. షాక్‌లమీద షాక్‌లు ఇస్తున్నారు. పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేతతో మొదలైన వలసల ప్రవాహం.. మెల్లమెల్లగా ఊపందుకుని.. ఇప్పుడు జోరుగా నడుస్తోంది. తాజాగా బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న కే.కేశవరావు కూడా బీఆర్ఎస్‌కు బైబై చెప్పారు. ఆయన కూతురు హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి మిగతా 2లో

# రూ.2 లక్షల రుణమాఫీ

- విధి విధానాలు రూపొందిస్తున్నాం
- ఇప్పటికే 92.68 శాతం రైతులకు రైతు బంధు
- పంటల బీమా పథకంలో చేరుతామని తుమ్మల స్పష్టం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో వ్యవసాయ పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత చర్యలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారినప్పటికీ రైతుల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీకి సంబంధించి విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. 2023- 24 యాసంగికి సంబంధించి శుక్రవారం నాటికి 64,75,819 మంది రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 92.68శాతం రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమయ్యాయని చెప్పారు.

### సగం మంది రైతులకే రుణమాఫీ

అధికారంలో ఉన్నపుడు ఏనాడూ పంట పొలాలు సందర్శించని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతులపై ప్రేమ కురిపిస్తూ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఔటర్ రింగ్ రోడ్‌ను కుదవ పెట్టి కేవలం సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. మిగతా 2లో



**3 నెలల కంటే తక్కువ రోజుల్లో జమ చేయలేదు**

గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క ఏడాది రైతుబంధు నిధులు 3 నెలల కంటే తక్కువ రోజుల్లో జమ చేయలేదు. 2018-19 వానాకాలంలో 4 నెలల 5 రోజులు, యాసంగిలో 5 నెలల 11 రోజులు 2019-20 వానాకాలంలో 4 నెలల 10 రోజులు, యాసంగిలో 1 నెల 19 రోజులు 2020-21 వానాకాలంలో 5 నెలల 16 రోజులు, యాసంగిలో 2 నెలల 24 రోజులు | 2022-–23 వానాకాలంలో 2 నెలల 8 రోజులు, యాసంగిలో 4 నెలల 28 రోజులు 2023 -24 వానాకాలంలో 3 నెలల 20 రోజులు పట్టింది.

# కేటీఆర్ చర్లపల్లిలో.. చిప్పకూడు తినాల్సిందే..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తాను గతంలో కంప్లైంట్ చేసినా పట్టించుకోలే..
- ఇకనైనా అహంకారం తగ్గించుకోవాలని పిలుపు
- వంద రోజుల పాలన గ్రాండ్ సక్సెస్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో వాల్మీకి బోయలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై స్పందించారు. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేసి.. భార్యాభర్తలు ఏం మాట్లాడుకున్నారో కూడా విన్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. భార్యా భర్తల మధ్య ఫోన్ల సంభాషణ వినాల్సిన అవసరం కేటీఆర్‌కు ఎందుకు వచ్చిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ గురించి మాట్లాడుతూ కొంతమంది ఫోన్లు ట్యాప్ మిగతా 2లో



## ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉంది

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజుల పాలన పట్ల ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తమ ప్రభుత్వంపై ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో ఉన్న స్పందనను లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారానికి వాడుకోవాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలోనే మనం మంచి ఫలితాలు అందించాలన్నారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో పీఈసీ మిగతా 2లో



**నివారణే నిజమైన పరిష్కారం**
వివరాలు 3లో

# కాళ్లు పట్టుకున్నా రానివ్వం

- పార్టీ మారినోళ్లు శత్రువుతో సమానం
- 14 ఏండ్లు పోరాడి తెలంగాణ తెచ్చం
- కేసీఆర్ రాష్ట్ర దిశ దశ మార్చారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
శూన్యం నుంచి సునామీని సృష్టించి అసాధ్యం అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్నే సాధించిన ధీశాలి కేసీఆర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోరాట పంథాలో కదం తొక్కుతామని.. నికార్సైన కొత్త తరం నాయకత్వాన్ని తయారు చేస్తామని సంచలన ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒక్కడుగా బయలుదేరి.. లక్షల మందితో ఓ సైన్యాన్ని తయారు చేశారని.. ఎన్నో అవమానాలు, కుట్రలు, కుతంత్రలు ఛేదించారని అన్నారు. అలాంటి వ్యక్తిని కొన్ని కప్పదాట్లు, ద్రోహపు ఎత్తుగడలతో దెబ్బ తీయాలనుకునే వారికి తెలంగాణ ప్రజలే జవాబు చెప్తారని అన్నారు. ప్రజా ఆశీర్వాదం, మద్దతుతో 14 ఏళ్ల పోరాడి తెలంగాణ సాధించారని.. రాష్ట్ర దిశ, దశను మార్చి కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్, బీఆర్ఎస్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారని ట్వీట్ లో పేర్కొన్నారు. పోరాట పంథాలో కదం తొక్కుతామని స్పష్టం చేశారు.

### 'కాళ్లు పట్టుకున్నా రానివ్వం'

మరోవైపు, కష్టకాలంలో బీఆర్ఎస్ ను వీడుతున్న నేతలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కేకే, కడియం వంటి నాయకులు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి ఇప్పుడు జారుకున్నారని మండిపడ్డారు. 'పోయే నాయకులు వెళ్లేటప్పుడు కొన్ని రాళ్లు వేసి వెళ్తారు. వారి విమర్శలపై వారి విజ్ఞతకే వదిలేస్తున్నా. కాలమే అన్నింటికీ సమాధానం చెప్తుంది. ఈ రోజు నాయకులు పార్టీని వదిలేసినా.. పార్టీ శ్రేణుల కోసం నేను స్వయంగా పనిచేస్తాను. ఇన్ని రోజులూ పార్టీ కోసం పని చేసిన నేతలు, కార్యకర్తల కోసం నేనే స్వయంగా వస్తా. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటా. కష్టంకాలంలో పార్టీని మిగతా 2లో




# కేజ్రీవాల్ కోసం మెసేజ్లు పెట్టండి

- మనమంతా ఆయనకు మద్దతుగా నిలవాలి
- నా భర్త నిజమైన దేశ భక్తుడు
- కోర్టులో నిజాలు చెప్పాలంటే ఆయనకు ధైర్యం కావాలి
- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సతీమణి సునీత



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
దేశంలో అత్యంత అవినీతి, నియంత శక్తులకు వ్యతిరేకంగా తన భర్త పోరాడుతున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత అన్నారు. ఆయనకు అండగా ఉండేందుకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలని కోరారు. ఈ మేరకు మరో వీడియో సందేశం విడుదల చేసిన ఆమె.. వాట్సప్ ప్రచారాన్ని ప్రారంభించారు. 'నా భర్త నిజమైన దేశభక్తుడు. కోర్టులో నిల్చుని నిజానిజాలన్నీ బయటపెట్టాలంటే చాలా ధైర్యం కావాలి. ప్రస్తుతం ఆయన నియంత శక్తులను సవాల్ చేస్తున్నారు. ఇప్పుడు మనమంతా ఆయనకు మద్దతుగా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ రోజు నుంచి మేం ప్రత్యేక డ్రైవ్ మొదలుపెడుతున్నాం. కేజ్రీవాల్ కోసం 8297324624 వాట్సప్ నంబరుకు మీ సందేశాలు పంపండి. మిగతా 2లో



# స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేత
- గుమ్మడి నర్సయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే

**నేరేడుచర్ల, విశాలభారతి**: హుజూర్నగర్ నియోజక వర్గం నేరేడుచర్ల పట్టణంలో పేదలు వేసుకున్న గుడి సెలకు శాశ్వత పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ని తమ నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు గోకినపెల్లి వేంకటేశ్వర రావులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 243,244 లో నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు గత ప్రభుత్వ హాయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు కలెక్టర్ గారికి, సంబంధిత అధికారులను,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి కలిసి వినతి పత్రాలు ఇచ్చి తెలియజేయడం జరిగింది అయినా నిర్లక్ష్యం చేస్తూ గుడిసెలను తొలగించి పేదలపైన,నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారన్నారు. మీ ప్రభుత్వం వస్తే పేదలకు ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానన్న హామీ మేరకు ఎప్పటినుంచో నేరేడుచర్ల ప్రభుత్వ స్థలంలో గుడిసెలేసుకొని నివాస ఉంటున్న 250 కుటుంబాల వారికి వర్తించేలా చేసి,స్థలాలకు పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పారిశ్రామిక వేత్తలకు అండగా నిలుస్తుంది

- పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రములో పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారికి కావలసిన వసతులు కల్పించి, మెరుగైన విద్యుత్ సరఫరా చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని బాషానాయక్ తండా వద్ద యువ పారిశ్రామిక వేత్త కంకణాల వెంకట పద్మజ, హర్ష నూతనంగా నెలకొల్పిన కెవిఆర్ స్టీల్ ఇండస్ట్రీ ని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పరిశ్రమల స్థాపనకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని అన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అనంతరం కె.వి రామారావు సంస్మరణార్ధం ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి సరఫరా ప్లాంట్ మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి, పోతు భాస్కర్, కెవిఆర్ స్టీల్ ఇండస్ట్రీ ఎండి కంకణాల శ్రీహర్ష, ప్రముఖ రియల్టర్ చలసాని శ్రీనివాసరావు, గోదల రంగారెడ్డి, బండి రవితేజ, వాసు, భరత్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అస్తిత్వ సంక్షోభంలో బీఆర్ఎస్!

మొదటిపేజీ తరువాయి

కూడా 'హస్తం' గూటికి చేరనున్నారు. అంతేనా కడియం శ్రీహరి కుటుంబం కూడా కారు దిగింది. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ టికెట్ కడియం కూతురు కావ్యకు ఇచ్చినా ఆమె పార్టీకి రాజీనామా చేశారు. కూతురుతోపాటు తండ్రి కూడా గులాబీకి గుడ్‌బై చెప్పేశారు. ఇలా ఫ్యామిలీ ఫ్యామిలీలు ఇప్పుడు కాంగ్రెస్ జట్టులోకి చేరడంతో కాంగ్రెస్ మరింత బలంగా తయారవుతోంది. లోక్‌సభ ఎన్నికల వేళ..ఇది కచ్చితంగా బీఆర్ఎస్‌ను దెబ్బదీసే తంత్రమే. సామాజిక వర్గాల పరంగానూ చాలా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పక్కపార్టీ నేతలను తనలో కలుపుకుంటోంది. ఇప్పటికే చాలా మంది మాజీలు కూడా కాంగ్రెస్ కండువా కప్పేసుకుంటున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే.. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు నిజమవుతున్నట్టే కనిపిస్తున్నాయి. తాను గేట్లు తెరిస్తే.. బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందని.. కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యులు ముగ్గురు నలుగురు మాత్రమే మిగులుతారని.. ఆయన ఆ మధ్య సంచలన స్టేట్ మెంట్ ఇచ్చారు. ఇక్కడ ఇంట్రస్టింగ్ పాయింట్ ఏమంటే ప్రభుత్వం ఏర్పడిన ఫస్టులో.. బీఆర్ఎస్ నుంచి ఎవరొచ్చినా తీసుకునేది లేదని.. ఆ ఇంటి మీద పిట్ట.. ఈ ఇంటి మీద వాలితే కాల్చేస్తా అంటూ వార్నింగ్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఏకంగా గేట్లే ఎత్తేసేశారు. మరోవైపు సునీల్ కనుగోలు టీం కూడా రంగంలో దిగిందని.. పలువురు కీలక బీఆర్ఎస్ నేతలతో టచ్‌లోకి వెళ్తూ.. వారితో మంతనాలు జరుపుతోందని టాక్ నడుస్తోంది. కొంచెం పాజిటివ్ టాక్ ఉన్నా.. సోషల్ మీడియాలో వాళ్లే లీక్ చేసేసి.. వచ్చే వరకు ప్రచారం గట్టిగా నడిపిస్తున్నట్టు తెలుస్తోంది. ఎలాగైతేనేం.. తెలంగాణలో నీటి ఎత్తిపోతల పథకాలు ఎండిపోతున్నా.. నేతల ఎత్తిపోతల ప్రాజెక్టు మాత్రం కళకళలాడుతోంది. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. చేరడమే కాదు దానంకు సికింద్రాబాద్ ఎంపీ టికెట్ కూడా కేటాయించింది.అంతేకాదు బీఆర్ఎస్, బీజేపీతో జట్టు కట్టబోతోందన్న విషయం 'దానం' ఇటీవల చెప్పారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లోని మెజారిటీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ వర్గాల్లో నడుస్తున్న టాక్. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్‌రావు తదితరులు కూడా వచ్చే వారంలో గ్రాండ్ ఓల్డ్ పార్టీలోకి మారే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ఎల్‌పీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలనే ప్రతిపాదనతో మరో 24 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా తమతో టచ్‌లో ఉన్నారని సీఎం సన్నిహితులు చెబుతున్నారు. అదే జరిగితే గులాబీ పార్టీ అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. 2024లో ఎలాగైనా మెజార్టీ ఎంపీ సీట్లను దక్కించుకోవాలన్న కసి మీదున్న కాంగ్రెస్, ఆపరేషన్ ఆకర్ష్‌ను చాలా వ్యూహాత్మకంగా అమలు చేస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌ను వదిలివెళ్లిన లీడర్లను వెనక్కి రప్పించే పనిలో పడింది. ఆపరేషన్ స్వగృహ చేపడుతూ మాజీ నేతలపై గురిపెట్టింది. అందులో భాగంగానే కేశవరావు ఇంటికి స్వయంగా సీఎం రేవంత్ వెళ్లి చర్చించారు. పార్టీలో చేరేలా చేశారు.ఇది ఆరంభం మాత్రమే ముందుముందు ఇంకా ఎక్కువ మంది జాయిన్ అవుతారంటున్నారు కాంగ్రెస్ నేతలు. తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతోనే తాను బీఆర్ఎస్‌కు రాజీనామా చేశానంటున్నారు కేకే. సికింద్రాబాద్, మల్కాజిగిరి లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్న రేవంత్ మరో 10 రోజుల్లోగా బీఆర్ఎస్ నుంచి మరికొంత మంది నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించనున్నారు. అంతేకాదు మెదక్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యేలతో ఆయన చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ చాలా సెలక్టివ్‌గా నేతలను తీసుకుంటోంది. ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన ఫేస్‌గా వరంగల్‌లో ఉన్న కడియం ఫ్యామిలీని రంగంలోకి దింపబోతోంది. కడియంతో పాటు కడియం కూతురు కావ్య ఇప్పుడు అక్కడ కీలకంగా ఉన్నారు. కావ్య చేరడంతో వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది కూడా ఇంకా డిసైడ్ కాలేదు. అయితే వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ తరపున కడియం శ్రీహరి పోటీ చేస్తారని అంతా భావించారు. అయితే ఆ సీటును కావ్యకే కాంగ్రెస్ పార్టీ కేటాయించనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో చేరిన వెంటనే.. క్యాండిడేట్స్‌లిస్ట్ ద్వారా కావ్య పేరును అధికారికంగా ప్రకటిస్తారని సమాచారం. పార్టీ విధానాలు ప్రజావ్యతిరేకంగా ఉండడంతోనే బీఆర్ఎస్‌ను వీడామన్నది కడియం చెబుతున్న మాట. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపులే లక్ష్యంగా కేకే, దానం నాగేందర్‌లను రంగంలోకి దింపనుంది. ఇలా బలం ఉండి.. బలగం ఉండి గెలిపించే నాయకులకు గాలం వేస్తోంది. ఆదిలాబాద్‌లో ఇంద్రకరణ్ రెడ్డి. రంగారెడ్డిలో రంజిత్‌రెడ్డి, సునీత మహేందర్ రెడ్డి , పాలమూరులో జితేందరరెడ్డిలను రంగంలోకి దింపింది. చేరుతున్న వారితోనే బీఆర్ఎస్‌ను బలహీనపరిచేలా కాంగ్రెస్ మాస్టర్‌ప్లాన్‌వేసింది.

# చట్టానికి తూట్లు పొడుస్తోన్న సింగరేణి అధికారులు

- లిఖిత పూర్వక సమాచారం అడిగితే నిర్లక్ష్యం సిబ్బంది కొరతని సమాధానం
- అనుమానం వ్యక్తం చేస్తున్న సామాజిక కార్యకర్త కర్నే బాబురావు



**మణుగూరు, విశాలభారతి**: సమాచార హక్కు చట్టానికి మణుగూరు ఏరియా సింగరేణి అధికారులు తూట్లు పొడుస్తున్నారని ప్రజలకు ఉపయోగపడాల్సిన సమాచార హక్కు చట్టం ఆంక్షల చట్రంలో ఇరుక్కుని పోతోందని సామాజిక కార్యకర్త కర్నే బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏరియా జీఎం దుర్గం రామచంద్ర కి లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఆయనకు ప్రకటన విడుదల చేశారు, వివరాలు ఎలా ఉన్నాయి సింగరేణి అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఫిబ్రవరి 2, 2024 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మురళీ మాన్ పవర్ ఏజెన్సీ కొత్త టెండర్లు నియమకం పట్ల ఖాళీల భర్తీకి చేపట్టిన చర్యలకు సంబంధించి లిఖిత పూర్వక సమాచారం కొరకు వివరాల కోసం దరఖాస్తు చేసిన తేదీ నుండి 30 రోజుల కాలవ్యవధిలో దరఖాస్తుదారునికి పూర్తి సమాచారాన్ని ఇవ్వవలసిన బాధ్యత సంబంధిత పౌర సమాచార అధికారికి ఉంటుంది. కానీ పౌర సమాచార అధికారి అయిన ఏరియా అధికార ప్రతినిధి కోరిన సమాచారాన్ని అందజేస్తే సదరు కాంట్రాక్టర్ చేసిన అవినీతి బాగోతం ఎక్కడ భట్టబయలు అవుతుందోనని ఉద్దేశపూర్వకంగానే సమాచారాన్ని ఇవ్వకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఇవ్వడంతో మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని పౌర సమాచార అధికారి మరియు ఆయన వద్ద పనిచేసే ఏరియాలో చక్కని పారిశ్రామిక సంబంధాలను కొనసాగించాల్సిన మరో అధికారి చేస్తున్న జాప్యం ఏరియాలో లక్షల్లో సెక్యూరిటీ పోస్టులు అమ్ముకుంటున్న సెక్యూరిటీ కాంట్రాక్టర్ చేస్తున్న అవినీతి భాగోతం బట్టబయలు అవుతుందని ఉద్దేశపూర్వకంగా సమాచారాన్ని ఇవ్వడం లేదని తెలుస్తోందని అన్నారు ,సమాచార హక్కుల చట్టం దరఖాస్తులను పరిశీలించి చట్టప్రకారం ఇవ్వవలసిన సమాచారాన్ని ఇవ్వకుండా ఆర్ టి ఐ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ పిఐఓ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపించి సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల పట్ల చిన్నచూపుతో కోరిన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని సింగారం గెస్ట్ హౌస్ అడ్డాగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోస్టులు అమ్ముకుంటున్న సదరు కాంట్రాక్టర్ పై సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు దృష్టి పెట్టాలని మణుగూరు ఏరియా నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని లక్షలు పోగు చేసుకుంటున్నా సదరు మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ పై చర్యలు చేపట్టాలని ఈ అవినీతి పై ఏరియా కార్మిక సంఘాల నాయకులు కూడా స్పందించాలని ఆయన పత్రిక ముఖంగా కోరారు.

# 30 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నరు

మొదటిపేజీ తరువాయి

ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ పోరు కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉంటుందని, బీఆర్ఎస్ ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. అధికారం లేకుండా కేసీఆర్ కుటుంబం మనుగడ సాగించలేకపోతోందని కోమటిరెడ్డి అన్నారు. గత దశాబ్ధ కాలంలో కేసీఆర్ చేసిన అవినీతిని వెలికి తీసేందుకు ప్రస్తుత ప్రభుత్వానికి 20 ఏండ్లు పట్టొచ్చని ఆయన అన్నారు. ఆయన చేసిన పాపాలే కేసీఆర్‌కు చుట్టుకుంటున్నాయన్నారు.

బీజేపీ పార్టీలోని 8 మంది ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లోకి వస్తారని కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భువనగిరి టికెట్ గురించి నేను అడగలేదు.. తన తమ్ముడు రాజగోపాల్ రెడ్డి అడగలేదని క్లారిటీ ఇచ్చారు. మా అన్న వాళ్ల అబ్బాయి కూడా మాకు చెప్పకుండా దరఖాస్తు చేశాడని అన్నారు. ఇప్పటికే మా ఇంట్లో మంత్రి.. ఎమ్మెల్యేలు ఉన్నామన్నారు. కొత్తవాళ్లకు అవకాశం ఇవ్వాలి కదా! అన్నారు. తన కుటుంబం ఎంపీ టికెట్ కోసం లాబీయింగ్ చేయలేదని, తన తమ్ముడు రాజ్ గోపాల్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని బీజేపీ కులగొడతాం అంటే ప్రజలు ఊరుకుంటారా? ఇదేమైనా.. మధ్యప్రదేశ్.. మహారాష్ట్రనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనం తిరుగుబాటు చేస్తారన్నారు.

కొందరు రిటైర్డ్ అయిన ఆఫీసర్లు పొమ్మన్నా పోతలేరని ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెడితే డబుల్ బెడ్ రూమ్ సరిపోతుంది అనుకున్నారు సీఎం రేవంత్.. కానీ జైల్లో ప్రగతి భవన్ కట్టాల్సి వస్తుందేమో అన్నారు. యాదగిరిగుట్టకి బంగారం వసూలు చేశారన్నారు. ఎక్కడ ఉందో తెలియదన్నారు. గోపురం కి బంగారం తాపడం చేయించొచ్చని, ఇప్పటి వరకు పని చేసిన ఈవో గీతా డిప్యూటీ సీఎం లెక్క చేశారన్నారు. బయటకు పంపే వరకు ఆమె అక్కడే ఉంది అన్నారు. కేసీఆర్‌చేసిన మొదటి తప్పు ఆయన యాదగిరిగుట్ట పేరు మార్చడమే అన్నారు. కేసీఆర్ మరోవైపు కేటీఆర్ పై వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేటీఆర్ 'యూస్ లెస్ ఫెలో' అన్నారు. మూడు పిల్లర్లు కుంగితే ఏమవుతుంది అంటున్నాడని మండిపడ్డారు. ఫోన్ ట్యాప్.. చేస్తే చేసి ఉంటారు అంటాడన్నారు.

వైఎస్సార్ ప్లానింగ్ వల్లే హైదరాబాద్ అభివృద్ధి 'వైఎస్ఆర్ ప్లానింగ్ వల్లే హైదరాబాద్ అభివృద్ధి వేగంగా జరిగింది. హాలీవుడ్ లాంటి స్టూడియో పెట్టి టూరిజం పెంచాలని చూస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేదు. రుణమాఫీ, పెన్షన్లు, లాంటి స్కీమ్స్‌కు కొంత సమయం పడుతుంది. ఎలాగోలా నెట్టుకొస్తాం అనుకున్నాం. కానీ కేసీఆర్ అన్ని శాఖల్లో వేల కోట్ల బకాయిలు పెట్టి పోయారు. రాష్ట్రం నిధులన్నీ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లో పెట్టారు. విచారణ చేసి ఆ మూడు సెగ్మెంట్ల నిధుల ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేస్తాం. కడియం శ్రీహరి అనే వ్యక్తి ఒక సిస్టమేటిక్‌గా ఉంటారు. కడియం శ్రీహరి కూతురు అలా చెప్పింది అంటే అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ 12 సీట్లు రావడం పక్క. మా నల్గొండ, భువనగిరి సీట్లలో భారీ మెజారిటీ వస్తది. బీజేపీకి నాలుగు సీట్లు అనుకుంటున్నా. అక్కడ మేము దృష్టి పెట్టాం. దానం నాగేందర్ ఎమ్మెల్యేకు రాజీనామా చేయకుండా ఎంపికి పోటీ కష్టమే అనుకుంటా. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి.. ఇంకో పార్టీలో ఎంపిగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయి అని నా అభిప్రాయం. సినిమాలు తీసి ప్రజలను రెచ్చకొట్టడం కాదు. పార్టీ ఫిరాయింపులు అనేది మోదీ, కేసీఆర్ అలవాటు చేసినవనే. బ్లాక్ మనీ అన్నారు ఏమైంది? అదానీ అంబానీ నంబర్ వన్ టు ఎలా అయ్యారు? కిషన్ రెడ్డి తెలంగాణకు ఏం చేశారు? కిషన్ రెడ్డి పుణ్యమా అని కాంగ్రెస్‌కు మంచి జరిగింది. మేము 12అనుకున్నాం కానీ 14 సీట్లు కిషన్ రెడ్డి వల్ల వస్తాయి. కిషన్ రెడ్డి స్థానంలో నేను ఉంటే మూసీ అభివృద్ధి, హైదరాబాద్‌లో కూడా 30, 40వేల పనులు చేసే వాడిని' అని తెలిపారు.

# రూ.2 లక్షల రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్యాయం జరిగిందని పెడబొబ్బలు పెడుతూ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులను కూడా రాజకీయం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయడానికి ఆర్‌బీఐ, బ్యాంకులతో కలిసి విధి విధానాల రూపకల్పన చేస్తున్నాం''అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తమ కమిట్మెంట్ గుర్తించకపోగా బీఆర్ఎస్ , బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేపో, ఎల్లుండో ప్రభుత్వ నివేదిక వస్తుందని.. నివేదిక రాగానే రైతులను ఆదుకుంటామని చెప్పారు. ఎప్పుడూ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమపై విమర్శలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం ఐదారు నెలల పాటు రైతుబంధు వేసిందని.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలే అయిందని చెప్పారు. పంటల భీమా పథకంలో చేరుతామని స్పష్టం చేశారు. రైతులకు ఏ సమస్య వచ్చినా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ వెళ్లి పంటలను పరిశీలించినా తమకు, రైతులకు వచ్చేది పోయేదీ ఏం లేదన్నారు. కాళేశ్వరం గేట్లు ఎత్తమని చెబుతున్న హరీశ్ రావు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# కాళ్లు పట్టుకున్నా రానివ్వం





మొదటిపేజీ తరువాయి

వీడుతున్న వాళ్లు తిరిగొచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా తిరిగి రానివ్వం.' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**'6 గ్యారెంటీలు పోయి 6 గారడీలు'**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు పోయి ఆరు గారడీలు మిగిలాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి లీకుల వీరుడిగా మారారని.. ఎన్నికల హామీలపై ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ డ్రామాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతులకు రుణమాఫీ, రూ.4వేల పింఛన్, మహిళలకు రూ.2,500, అందరికీ ఉచిత కరెంట్ వంటి హామీలు తుంగలో తొక్కారు. రాష్ట్రంలో ఏ వర్గం వారు సంతోషంగా ఉన్నారో సీఎం చెప్పాలి. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలి. ఐదేళ్లు ప్రభుత్వంలో ఉండి 420 హామీలు నెరవేర్చాలి. నీకు నల్గొండ, ఖమ్మం నేతలే మానవబాంబులు అవుతారు. రేవంత్ రాహుల్ కోసం పని చేస్తున్నారా.? లేదా మోదీ కోసమా.?. దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్ల కన్నా ఎక్కువ వచ్చే పరిస్థితి లేదు. కాంగ్రెస్ కు ఓటేస్తే అది బీజేపీకే లాభం అవుతుంది.' అంటూ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# కేటీఆర్ చర్లపల్లిలో.. చిప్పకూడు తినాల్సిందే..

మొదటిపేజీ తరువాయి

చేశామని, అందులో తప్పేంటీ అంటూ కేటీఆర్ బరితెగించిన మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఒకవేళ అలా చేసి ఉంటే కేటీఆర్ చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందంటూ రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని.. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కంప్లైంట్ చేశానని.. కానీ అధికారులు ఎవరూ పట్టించు కోలేదన్నారు రేవంత్ రెడ్డి. పొరపాట్లు చేయ్యొద్దని చెప్పినా.. అధికారులు వినిపించుకోకుండా ఫోన్లు ట్యాపింగ్ చేశారని.. ఇప్పుడు జైలుకు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా అహంకారం తగ్గించుకోవాలని హితవు పలికారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఎవరైనా.. వేరే వాళ్ల కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని నిలదీశారు. భార్య, భర్తల మధ్య ఫోన్లు వినే దుర్మార్గానికి గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. మంది సంసారాల్లో వేలు పెట్టి చూడాల్సిన అవసరం కేటీఆర్‌కు ఎందుకు వచ్చిందంటూ నిలదీశారు రేవంత్ రెడ్డి.

ఇదిలా ఉంటే.. తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని తెలిపారు. ఢిల్లీలో ఇతర రాష్ట్రాల నేతలను కలిసినప్పుడు తెలంగాణ గురించి చర్చించుకుంటున్నారని వివరించారు. 100 రోజుల పాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉంది

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. రైతు బంధు ఇవ్వలేదని ప్రతిపక్ష బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. 64 లక్షల 75 వేల మంది రైతులకు రూ.5,500 కోట్లు రైతు బంధుగా అందించామని చెప్పారు. అంటే 92 శాతం మంది రైతులకు రైతు బంధు కింద సాయం చేశామంటూ.. ఆయన గణాంకాలతో సహా వివరించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు, కీలక నేతలు సైతం హాజరయ్యారు.

ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉందని, మనం దేశంలోనే మంచి ఫలితాలు సాధిస్తామని ఆయన అన్నారు. వంద రోజుల పాలన పట్ల ప్రజల్లో ఉన్న స్పందన ను ప్రచారంలో వాడుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రైతు బంధు ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. వంద రోజుల పాలన ప్రజల్లో మంచి స్పందన ఉంది. సానుకూలంగా ఉందని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు అందరికి అభినందనలు తెలిపారు.



# కేజ్రీవాల్ కోసం మేసేజ్లు పెట్టండి

మొదటిపేజీ తరువాయి

అవన్నీ నేను ఆయనకు చేరవేస్తాను. మీ ప్రేమ, ఆశీర్వాదాలతో ఆయన ధైర్యంగా ఉంటారు'' అని సునీత తన సందేశంలో వెల్లడించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయిన కేజ్రీవాల్‌ను గురువారం ఈడీ అధికారులు కోర్టులో హాజరుపర్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జడ్జి అనుమతితో సీఎం స్వయంగా తన వాదనలు వినిపించారు. కేవలం నాలుగు వాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. అటు సునీత కూడా నిన్న కోర్టుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన భర్త ఆరోగ్యం బాలేదని, ఆయనను ఈడీ అధికారులు వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
HEALTH NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
హెల్త్ న్యూస్
3
శనివారం,
30.03. 2023
హైదరాబాద్

# నివారణే నిజమైన పరిష్కారం




డయాబెటిస్ మెల్లిటస్ అనేది ఒక రుగ్మత, దీనిలో శరీరం తగినంతగా ఉత్పత్తి చేయదు లేదా ఇన్సులిన్‌కు సాధారణంగా స్పందించదు, దీనివల్ల రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయిలు అసాధారణంగా ఎక్కువగా ఉంటాయి.

### మధుమేహం యొక్క లక్షణాలు:

- పెరిగిన మూత్రవిసర్జన మరియు దాహం కలిగి ఉండవచ్చు మరియు ప్రయత్నించకపోయినా బరువు తగ్గవచ్చు.
- మధుమేహం నరాలను దెబ్బతీస్తుంది మరియు స్పర్శ జ్ఞానానికి సంబంధించిన సమస్యలను కలిగిస్తుంది.
- మధుమేహం రక్త నాళాలను దెబ్బతీస్తుంది మరియు గుండెపోటు, స్ట్రోక్, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి మరియు దృష్టి కోల్పోయే ప్రమాదాన్ని పెంచుతుంది.
- రక్తంలో చక్కెర స్థాయిలను కొలవడం ద్వారా వైద్యులు మధుమేహాన్ని నిర్ధారిస్తారు.
- మధుమేహం ఉన్న వ్యక్తులు శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు (చక్కెరతో సహా), సంతృప్త కొవ్వు మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలు తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించాలి. వారు వ్యాయామం చేయాలి, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించాలి మరియు
- సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి మరియు వారి బరువు ఆరోగ్యకరమైన స్థాయి కంటే ఎక్కువగా ఉంటే బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడానికి మందులు తీసుకోవాలి.
- డయాబెటిస్ మెల్లిటస్ అనేది రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ఒక రుగ్మత. డయాబెటీస్ ఇన్సిపిడస్ అని పిలువబడే అర్జినైన్ వాసోప్రెసిన్ లోపం నుండి ఈ రుగ్మతను వేరు చేయడానికి వైద్యులు తరచుగా డయాబెటిస్ మాత్రమే కాకుండా పూర్తి పేరు డయాబెటిస్ మెల్లిటస్‌ని ఉపయోగిస్తారు . అర్జినైన్ వాసోప్రెసిన్ లోపం అనేది సాపేక్షంగా అరుదైన రుగ్మత, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ప్రభావితం చేయదు, అయితే డయాబెటిస్ మెల్లిటస్ వలె, మూత్రవిసర్జనను పెంచుతుంది.

### చక్కెర వ్యాధి:

ఆహారాన్ని తయారు చేసే మూడు ప్రధాన పోషకాలు కార్బోహైడ్రేట్లు , ప్రోటీన్లు మరియు కొవ్వులు . పిండిపదార్థం మరియు పీచుతో పాటు మూడు రకాల కార్బోహైడ్రేట్లలో చక్కెరలు ఒకటి. చక్కెరలో చాలా రకాలు ఉన్నాయి. కొన్ని చక్కెరలు సాధారణమైనవి, మరికొన్ని సంక్లిష్టమైనవి. టేబుల్ షుగర్ (సుక్రోజ్) గ్లూకోజ్ మరియు ఫ్రక్టోజ్ అని పిలువబడే రెండు సాధారణ చక్కెరలతో తయారు చేయబడింది. పాల చక్కెర (లాక్టోస్) గ్లూకోజ్ మరియు గెలాక్టోస్ అనే సాధారణ చక్కెరతో తయారు చేయబడింది. రొట్టె, పాస్తా, బియ్యం మరియు సారూప్య ఆహారాలు వంటి పిండి పదార్థాలలో కార్బోహైడ్రేట్లు వివిధ సాధారణ చక్కెర అణువుల పొడవైన గొలుసులు. సుక్రోజ్, లాక్టోస్, కార్బోహైడ్రేట్లు మరియు ఇతర సంక్లిష్ట చక్కెరలను శరీరం గ్రహించే ముందు జీర్ణవ్యవస్థలోని ఎంజైమ్‌ల ద్వారా సాధారణ చక్కెరలుగా విభజించబడాలి. శరీరం సాధారణ చక్కెరలను గ్రహించిన తర్వాత, అది సాధారణంగా వాటన్నింటినీ గ్లూకోజ్‌గా మారుస్తుంది, ఇది శరీరానికి ఇంధనం యొక్క ముఖ్యమైన మూలం. గ్లూకోజ్ అనేది రక్తప్రవాహం ద్వారా రవాణా చేయబడిన మరియు కణాల ద్వారా తీసుకోబడిన చక్కెర. శరీరం కొవ్వులు మరియు ప్రోటీన్ల నుండి కూడా గ్లూకోజ్‌ని తయారు చేయగలదు. రక్తం "షుగర్" అంటే నిజంగా రక్తంలో గ్లూకోజ్.



Dr.ManojKumar
(Medical Officer)-9573455752

### ఇన్సులిన్

ఇన్సులిన్ , ప్యాంక్రియాస్ నుండి విడుదలయ్యే హార్మోన్ (పొట్ట వెనుక ఉన్న ఒక అవయవం, ఇది జీర్ణ ఎంజైమ్‌లను కూడా ఉత్పత్తి చేస్తుంది), రక్తంలో గ్లూకోజ్ మొత్తాన్ని నియంత్రిస్తుంది. రక్తప్రవాహంలో గ్లూకోజ్ ఇన్సులిన్ ఉత్పత్తి చేయడానికి ప్యాంక్రియాస్‌ను ప్రేరేపిస్తుంది . రక్తం నుండి కణాలలోకి గ్లూకోజ్ తరలించడానికి ఇన్సులిన్ సహాయపడుతుంది. కణాల లోపల ఒకసారి, గ్లూకోజ్ శక్తిగా మార్చబడుతుంది, అది వెంటనే ఉపయోగించబడుతుంది, లేదా గ్లూకోజ్ కొవ్వుగా లేదా స్టార్చ్ గ్లైకోజెన్‌గా అవసరమైనంత వరకు నిల్వ చేబడుతుంది.

రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు సాధారణంగా రోజంతా మారుతూ ఉంటాయి. అవి భోజనం తర్వాత పెరుగుతాయి మరియు తిన్న 2 గంటలలోపు భోజనానికి ముందు స్థాయికి తిరిగి వస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు భోజనానికి ముందు స్థాయికి తిరిగి వచ్చిన తర్వాత, ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో వైవిధ్యం సాధారణంగా ఇరుకైన పరిధిలో ఉంటుంది, ఆరోగ్యవంతమైన వ్యక్తులలో రక్తానికి డెసిలీటర్ (mg/dL) 70 నుండి 110 మిల్లీగ్రాములు లేదా లీటరుకు 3.9 నుండి 6.1 మిల్లీమోల్స్ (mmol/L) వరకు ఉంటుంది. ప్రజలు పెద్ద మొత్తంలో కార్బోహైడ్రేట్లను తీసుకుంటే, స్థాయిలు మరింత పెరగవచ్చు. 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు ముఖ్యంగా తిన్న తర్వాత కొంచెం ఎక్కువ స్థాయిని కలిగి ఉంటారు.

కణాలలోకి గ్లూకోజ్‌ను తరలించడానికి శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయకపోతే , లేదా కణాలు సాధారణంగా ఇన్సులిన్‌కు ప్రతిస్పందించడం ఆపివేసినట్లయితే (ఇన్సులిన్ రెసిస్టెన్స్ అని పిలుస్తారు), ఫలితంగా రక్తంలో అధిక స్థాయి గ్లూకోజ్ మరియు కణాలలో గ్లూకోజ్ సరిపోదు. మధుమేహం యొక్క లక్షణాలు మరియు సమస్యలను ఉత్పత్తి చేస్తుంది.

## మధుమేహం రకాలు

### ప్రీడయాబెటిస్

ప్రీడయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నందున సాధారణమైనదిగా పరిగణించబడదు కానీ మధుమేహం అని లేబుల్ చేసేంత ఎక్కువగా ఉండదు. వారి ఉపవాసం రక్తంలో గ్లూకోజ్ స్థాయి 100 mg/dL (5.6 mmol/L) మరియు 125 mg/dL (6.9 mmol/L) మధ్య ఉంటే లేదా గ్లూకోస్ టాలరెన్స్ పరీక్ష తర్వాత 2 గంటల తర్వాత వారి రక్తంలో గ్లూకోజ్ స్థాయి 140 mg/ మధ్య ఉంటే వారికి ప్రీడయాబెటిస్ ఉంటుంది. dL (7.8 mmol/L) మరియు 199 mg/dL (11.0 mmol/L). ప్రీడయాబెటిస్ వల్ల భవిష్యత్తులో మధుమేహంతో పాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువ. ఆహారం మరియు వ్యాయామం ద్వారా శరీర బరువును 5 నుండి 10% తగ్గించడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

## టైప్ 2 డయాబెటిస్

టైప్ 2 డయాబెటిస్‌లో (గతంలో ఇన్సులిన్ ఆధారిత మధుమేహం లేదా అడల్ట్‌ఆన్సెట్ డయాబెటిస్ అని పిలుస్తారు), ప్యాంక్రియాస్ తరచుగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూనే ఉంటుంది , కొన్నిసార్లు సాధారణ స్థాయి కంటే ఎక్కువగా ఉంటుంది, ముఖ్యంగా వ్యాధి ప్రారంభంలో కూడా. అయినప్పటికీ, శరీరం ఇన్సులిన్ ప్రభావాలకు ప్రతిఘటనను అభివృద్ధి చేస్తుంది , కాబట్టి శరీర అవసరాలను తీర్చడానికి తగినంత ఇన్సులిన్ లేదు . టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందుతున్నప్పుడు, ప్యాంక్రియాస్ యొక్క ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది.

టైప్ 2 డయాబెటిస్ ఒకప్పుడు పిల్లలు మరియు కౌమార దశలో చాలా అరుదుగా ఉండేది, కానీ ఇది సర్వసాధారణంగా మారింది. అయినప్పటికీ, ఇది సాధారణంగా 30 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో ప్రారంభమవుతుంది మరియు వయస్సుతో క్రమంగా మరింత సాధారణం అవుతుంది. 65 ఏళ్లు పైబడిన వారిలో 30% మందికి టైప్ 2 డయాబెటిస్ ఉంది.

స్థూలకాయం అనేది టైప్ 2 డయాబెటిస్‌ను అభివృద్ధి చేయడానికి ప్రధాన ప్రమాద కారకం, మరియు టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో 80 నుండి 90% మంది అధిక బరువు లేదా ఊబకాయం కలిగి ఉంటారు. ఊబకాయం ఇన్సులిన్ నిరోధకతను కలిగిస్తుంది కాబట్టి, ఊబకాయం ఉన్నవారికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి పెద్ద మొత్తంలో ఇన్సులిన్ అవసరం కావచ్చు.

ఆఫ్రికన్, ఆసియన్ అమెరికన్, అమెరికన్ ఇండియన్, అలాస్కా స్థానిక మరియు స్పానిష్ లేదా లాటిన్ అమెరికన్ వంశస్థులకు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. టైప్ 2 మధుమేహం కుటుంబాల్లో వ్యాపిస్తుంది.

కొన్ని రుగ్మతలు మరియు మందులు శరీరం ఇన్సులిన్‌ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేస్తాయి మరియు టైప్ 2 డయాబెటిస్‌కు దారితీయవచ్చు.

### టైప్ 1 డయాబెటిస్

టైప్ 1 డయాబెటిస్‌లో (గతంలో ఇన్సులిన్ ఆధారిత మధుమేహం లేదా జువెనైల్‌ఆన్సెట్ డయాబెటిస్ అని పిలుస్తారు), శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ ప్యాంక్రియాస్ యొక్క ఇన్సులిన్ ఉత్పత్తి కణాలపై దాడి చేస్తుంది మరియు వాటిలో 90% కంటే ఎక్కువ శాశ్వతంగా నాశనం చేయబడతాయి. ప్యాంక్రియాస్, కాబట్టి, తక్కువ లేదా ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు . మధుమేహం ఉన్నవారిలో 10% కంటే తక్కువ మందికి టైప్ 1 వ్యాధి ఉంది. టైప్ 1 డయాబెటిస్ ఉన్న చాలా మంది వ్యక్తులు 30 సంవత్సరాల కంటే ముందే వ్యాధిని అభివృద్ధి చేస్తారు, అయినప్పటికీ ఇది జీవితంలో తరువాత అభివృద్ధి చెందుతుంది.

శాస్త్రవేత్తలు పర్యావరణ కారకంబహుశా బాల్యంలో లేదా యుక్తవయస్సులో వైరల్ ఇన్ఫెక్షన్ లేదా పోషక కారకం ప్యాంక్రియాస్ యొక్క ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను నాశనం చేయడానికి రోగనిరోధక వ్యవస్థ కారణమవుతుందని నమ్ముతారు. ఒక జన్యు సిద్ధత కొంతమంది వ్యక్తులను పర్యావరణ కారకానికి ఎక్కువ అవకాశం కలిగిస్తుంది.

పెద్దవారి రోగనిరోధక వ్యవస్థ ప్యాంక్రియాస్ కణాలపై దాడి చేసినప్పుడు, పిల్లల రోగనిరోధక వ్యవస్థ దాడి చేసినప్పుడు కంటే మధుమేహం నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. మధుమేహం మొదట అభివృద్ధి చెందినప్పుడు కొంతమంది పెద్దలకు ఇన్సులిన్ అవసరం లేదు . డయాబెటీస్ యొక్క ఈ రూపం, లేటెంట్ ఆటో ఇమ్యూన్ డయాబెటిస్ ఆఫ్ అడల్ట్స్ డ్ (LADA) అని పిలువబడుతుంది, అయితే ఇది మొదట్లో టైప్ 2 డయాబెటిస్‌గా పొరబడవచ్చు.




## బలహీనమైన ఇన్సులిన్ వినియోగానికి దారితీసే సాధారణ స్థితి (షరతులు) ఉదాహరణలు

- కార్టికోస్టెరాయిడ్స్ యొక్క అధిక స్థాయిలు (సాధారణంగా కార్టికోస్టెరాయిడ్ మందుల వాడకం వలన, ప్రెడ్నిసోన్ లేదా కుషింగ్ సిండ్రోమ్ వంటివి )

### గర్భం ( గర్భధారణ మధుమేహం )

గ్రోత్ హార్మోన్ ( అక్రోమెగలీ ) అధికంగా ఉత్పత్తి చేయబడిన వ్యక్తులలో మరియు కొన్ని హార్మోన్-స్రవించే కణితులు ఉన్నవారిలో కూడా మధుమేహం సంభవించవచ్చు . ప్యాంక్రియాస్‌ను నేరుగా దెబ్బతీసే తీవ్రమైన లేదా పునరావృతమయ్యే ప్యాంక్రియాటైటిస్ మరియు ఇతర రుగ్మతలు మధుమేహానికి దారితీయవచ్చు.

### టైప్ 1 డయాబెటిస్

- టైప్ 1 డయాబెటిస్‌లో (గతంలో ఇన్సులిన్ -ఆధారిత మధుమేహం లేదా జువెనైల్-ఆన్సెట్ డయాబెటిస్ అని పిలుస్తారు), శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ ప్యాంక్రియాస్ యొక్క ఇన్సులిన్ -ఉత్పత్తి కణాలపై దాడి చేస్తుంది మరియు వాటిలో 90% కంటే ఎక్కువ శాశ్వతంగా నాశనం చేయబడతాయి. ప్యాంక్రియాస్, కాబట్టి, తక్కువ లేదా ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు . మధుమేహం ఉన్నవారిలో 10% కంటే తక్కువ మందికి టైప్ 1 వ్యాధి ఉంది. టైప్ 1 డయాబెటిస్ ఉన్న చాలా మంది వ్యక్తులు 30 సంవత్సరాల కంటే ముందే వ్యాధిని అభివృద్ధి చేస్తారు, అయినప్పటికీ ఇది జీవితంలో తరువాత అభివృద్ధి చెందుతుంది.
- శాస్త్రవేత్తలు పర్యావరణ కారకం-బహుశా బాల్యంలో లేదా యుక్తవయస్సులో వైరల్ ఇన్ఫెక్షన్ లేదా పోషక కారకం- ప్యాంక్రియాస్ యొక్క ఇన్సులిన్ -ఉత్పత్తి చేసే కణాలను నాశనం చేయడానికి రోగనిరోధక వ్యవస్థ కారణమవుతుందని నమ్ముతారు. ఒక జన్యు సిద్ధత కొంతమంది వ్యక్తులను పర్యావరణ కారకానికి ఎక్కువ అవకాశం కలిగిస్తుంది.
- పెద్దవారి రోగనిరోధక వ్యవస్థ ప్యాంక్రియాస్ కణాలపై దాడి చేసినప్పుడు, పిల్లల రోగనిరోధక వ్యవస్థ దాడి చేసినప్పుడు కంటే మధుమేహం నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. మధుమేహం మొదట అభివృద్ధి చెందినప్పుడు కొంతమంది పెద్దలకు ఇన్సులిన్ అవసరం లేదు . డయాబెటీస్ యొక్క ఈ రూపం, లేటెంట్ ఆటో ఇమ్యూన్ డయాబెటిస్ ఆఫ్ అడల్ట్స్ డ్ (LADA) అని పిలువబడుతుంది, అయితే ఇది మొదట్లో టైప్ 2 డయాబెటిస్‌గా పొరబడవచ్చు.

### టైప్ 2 డయాబెటిస్

- టైప్ 2 డయాబెటిస్‌లో (గతంలో ఇన్సులిన్ -ఆధారిత మధుమేహం లేదా అడల్ట్-ఆన్సెట్ డయాబెటిస్ అని పిలుస్తారు), ప్యాంక్రియాస్ తరచుగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూనే ఉంటుంది , కొన్నిసార్లు సాధారణ స్థాయి కంటే ఎక్కువగా ఉంటుంది, ముఖ్యంగా వ్యాధి ప్రారంభంలో కూడా. అయినప్పటికీ, శరీరం ఇన్సులిన్ ప్రభావాలకు ప్రతిఘటనను అభివృద్ధి చేస్తుంది , కాబట్టి శరీర అవసరాలను తీర్చడానికి తగినంత ఇన్సులిన్ లేదు . టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందుతున్నప్పుడు, ప్యాంక్రియాస్ యొక్క ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది.
- టైప్ 2 డయాబెటిస్ ఒకప్పుడు పిల్లలు మరియు కౌమారదశలో చాలా అరుదుగా ఉండేది, కానీ ఇది సర్వసాధారణంగా మారింది. అయినప్పటికీ, ఇది సాధారణంగా 30 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో ప్రారంభమవుతుంది మరియు వయస్సుతో క్రమంగా మరింత సాధారణం అవుతుంది. 65 ఏళ్లు పైబడిన వారిలో 30% మందికి టైప్ 2 డయాబెటిస్ ఉంది.
- డయాబెటిస్ చికిత్స, వాటి యొక్క అంతర్లీన పరిస్థితులను చికిత్స చేసే దానిపై ఆధారపడిఉంటుంది. వీటిని జీవనశైలి నిర్వహణ మరియు మందుల వాడకంతో చికిత్స చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో, శస్త్రచికిత్స జోక్యం అవసరం కావచ్చు.

### డయాబెటిస్ మెల్లిటస్ చికిత్స

- టైప్ 1 డయాబెటిస్ చికిత్స:టైప్ 1 డయాబెటిస్ చికిత్సలో, రక్తంలో చక్కెర స్థాయిలనుపర్యవేక్షించడం,అలానే భోజనంలో కార్బోహైడ్రేట్ల మోతాదుని తరచుగా పర్యవేక్షించడం మరియు ఇన్సులిన్ ఇంజెక్షన్ వంటివి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో, ప్యాంక్రియాస్ లేదా ఐలెట్సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనేశస్త్రచికిత్సకూడా సూచించబడుతుంది.
- టైప్ 2 డయాబెటిస్ చికిత్స: ఆహారం మరియు వ్యాయామం, చెక్కెర వ్యాధి పర్యవేక్షణ, జీవనశైలి మార్పులు, నోటి ద్వారా తీసుకొనే డయాబెటిక్ మందులు,ఇన్సులిన్ లేదా రెండింటికలయిక కలిగిన చికిత్సనుఉపయోగిస్తారు.

### డయాబెటిస్ ఇన్సిపిడస్ చికిత్స

- డయాబెటిస్ఇన్సిపిడస్యొక్క చికిత్స దాని యొక్క కారకం ఆధారంగామారుతూ ఉంటుంది.
- ADH హార్మోన్‌ను విడుదల చేసే పిట్యూటరీ గ్రంధిలో ఏదైనా అసాధారణత ఉంటే, అంతర్లీన కారణాన్ని పరిష్కరించాలి.
- వైద్య నిర్వహణలో సింథటిక్ హార్మోన్లు ఉంటాయి, ఇవి యాంటీ-డ్యూరెటిక్ హార్మోన్ (ADH) యొక్క విధులను భర్తీ చేస్తాయి మరియు మూత్రం ఏర్పడటాన్ని తగ్గిస్తుంది.
- నెఫ్రోజెనిక్ డయాబెటిస్ ఇన్సిపిడస్ చికిత్స
- వైద్య నిర్వహణలోథైయాజైడ్డయూరిటిక్స్మరియు నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీమందులు, మరియు సింథటిక్ హార్మోన్లకలయిక చికిత్స కలిగి ఉంటుంది.
- డీహైడ్రేషన్ నివారించడానికి రోజువారీ నీటిని తీసుకోవడం సూచించబడుతుంది.

# రాష్ట్రంలో రాహుల్ గాంధీ ట్యాక్స్

- కోట్ల రూపాయలు ఢిల్లీకి పంపుతున్రు
- గ్యారంటీల అమలు మరిచి బిల్డర్ల వద్ద వసూళ్లు
- బీఆర్ఎస్ అవినీతి లీడర్లంటూనే పార్టీలోకి వెల్‌కమ్
- హామీలు నెరవేర్చకుండా ఓట్లు ఎలా అడుగుతరు?
- రాష్ట్రంలో కరువొస్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టిలేదు
- మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ లో కమలం గెలుపే..
- బీజేపీ స్టేట్‌చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కామెంట్స్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఇవి దేశ భవిష్యత్ కోసం జరుగుతున్న ఎన్నికలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కామెంట్స్ చేశారు. ఇచ్చిన గ్యారంటీలు, మేనిఫెస్టోలో చెప్పిన హామీలను ఎలా నెరవేర్చాలో కాంగ్రెస్‌కు అర్థం కావడం లేదని విమర్శించారు. శుక్రవారం మహబూబ్ నగర్, షాద్ నగర్ లో ఏర్పాటు చేసిన బీజేపీ ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ''రుణమాఫీ హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్‌కు దశ దిశ లేదు. నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులపై ఎలాంటి క్లారిటీ లేదు. మహిళలకు రూ.2500 ఇచ్చే అంశం గాల్లో దీపంలా తయారైంది. ప్రతి విద్యార్థి రూ.5 లక్షల గ్యారంటీ అన్నారు. దానికీ అతీ గతి లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ బాటలనే నడుస్తున్నది. గతంలో కేసీఆర్ కుటుంబం.. ఇప్పుడు రాహుల్ గాంధీ కుటుంబం తెలంగాణను శాసిస్తుంది. రాహుల్ గాంధీ టాక్స్ పేరుతో కాంగ్రెస్ నాయకులు దోపిడీకి పాల్పడుతున్నారు. హైదరాబాద్ లో రియల్టర్లు, బిల్డర్లను, వ్యాపారులను రాహుల్ గాంధీ ట్యాక్స్ కోసం వేధిస్తున్నారు''అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

### బీఆర్ఎస్ నేతలపై చర్యలేవి?

బీఆర్ఎస్ నేతలు కబ్జాలకు, దోపిడీకి పాల్పడ్డారని గతంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారని, ఇప్పుడు మాత్రం వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. ''రేవంత్ రెడ్డి మాటలన్నీ ఉత్త మాటలే అని స్పష్టమైంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ప్రాజెక్ట్‌పై కూడా విచారణ జరగడం లేదు. రేవంత్ రెడ్డి అధికారంలో రాకముందు బీఆర్ఎస్ అవినీతిపై సీబీఐ విచారణ కోరారు. ఇప్పుడు దాన్ని పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి.. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. రాష్ట్రంలో కరువు ముంచుకొస్తుంది. అయినా కాంగ్రెస్ సర్కారుకు పట్టడం లేదు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా తాగునీటి ఎద్దడి ఏర్పడింది. విద్యుత్ కోతలు ఉంటున్నాయి. తెలంగాణ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయింది. దొంగలు పోయి గజ దొంగలు అధికారంలోకి వచ్చారు. కేసీఆర్ ను దించాలనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు. అంతే గానీ కాంగ్రెస్‌పై ప్రేమతో కాదు. ప్రతి ఎకరం మీద ఎరువులపై రూ.19 వేలు కేంద్రం సబ్సిడీ ఇస్తున్నది. వడ్ల కొనుగోలు కోసం రూ. 26 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. వెంటనే కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించాలి. హమాలీల కూలీ నుంచి ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు వరకు అన్ని మోదీ ప్రభుత్వమే భరిస్తున్నది''అని కిషన్ రెడ్డి తెలిపారు.

### మోడీని గెలిపిస్తారు..

మరోసారి దేశానికి ప్రధాని కావాలని దేశ ప్రజలు నిర్ణయించుకున్నారని, తెలంగాణ ప్రజలు కూడా అటు కాంగ్రెస్ ను, ఇటు బీఆర్ ఎస్ ను నమ్మే పరిస్థితి లేదని బీజేపీకే ఓటు వేస్తారని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ''వచ్చే ఎన్నికల తర్వాత దేశంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనపడుతుంది. కర్నాటకలో 90 శాతం ఎంపీ స్థానాలు బీజేపీ గెలుస్తుంది. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కోల్డ్ స్టోరేజ్ కే పరిమితమైంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. గత కాంగ్రెస్ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగింది. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ డిజిట్ సీట్లు గెలుస్తుంది. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానాల్లో బీజేపీ గెలుపు ఖాయం ''అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

### పార్టీలో చేరికలు

మహబూబ్ నగర్ , షాద్ నగర్ లలో నిర్వహించిన సమావేశాల్లో కిషన్ రెడ్డి సమక్షంలో పలు పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భారీ సంఖ్యలో కాంగ్రెస్ , బీఆర్ ఎస్ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వారితో మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, ఇంటింటికీ మోడీ ప్రభుత్వ పథకాలు, పదేండ్ల పాలనను వివరించాలని సూచించారు.



# ఇది ట్యాక్స్ టెర్రరిజమే..

- రూ. 1800 కోట్లు కట్టమంటారా?
- ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న వారిని వదిలిపెట్టం
- పవర్ లోకి రాగానే చర్యలు తీసుకుంటాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము తప్పనిసరిగా ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. 20172018, 202121 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1800 కోట్లకు పైగా డిమాండ్ నోటీసులును కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం శుక్రవారం పంపించింది. 20172021 మధ్య కాలానికి ఐటీ విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ వేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి తాజా నోటీసులను ఐటీ విభాగం పంపింది. దీనిపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదకగా స్పందించారు. ''ప్రభుత్వం మారినప్పుడు... ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న వారిపై కచ్చితంగా మేము చర్యలు తీసుకుంటాం. ఏ ఒక్కరూ మళ్లీ ఇలాంటి పనులకు ఒడిగడ్డే సాహసం చేయని రీతిలోనే ఈ చర్యలు ఉంటాయి. ఇది నా హామీ'' అని రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఆదాయం పన్ను అధికారులు రూ.200 కోట్ల పెనాల్టీ విధించడం, నిధులు స్తంభింపచేయడంతో ఇబ్బంది పడుతోంది. హైకోర్టు నుంచి కూడా ఎలాంటి ఉపశమనం దొరకలేదు. దీంతో లోక్‌సభ ఎన్నికలకు ముందే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశాలున్నాయి. దీనిపై ఆ పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్ తాజా సంకేతాలిచ్చారు. పన్ను చట్టాలను బీజేపీ తీవ్రంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఆ కాషాయ పార్టీ నుంచి రూ,4,600 కోట్లు వసూలు చేయాలని అన్నారు. కాంగ్రెస్, విపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐటీ శాఖను బీజేపీ పావుగా వాడుకుంటోందని, దీనిపై సుప్రీంకోర్టును కాంగ్రెస్ పార్టీ అశ్రయిస్తుందని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్ల స్కామ్‌ను ఉపయోగిచి బీజేపీ రూ.8,200 కోట్లు వసూలు చేసిందని, పన్ను ఉగ్రవాదంలో ఆ పార్టీ నిమగ్నమైందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల వేళ రూ.1823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయం పన్ను విభాగం నుంచి నోటీసు రావడంతో కాంగ్రెస్ పార్టీ గుర్రుమంటోంది. ఇది ఆర్థికంగా పార్టీని కృంగదీసే ప్రయత్నమని, టాక్స్ టెర్రరిజమని మండిపడింది. దీనిపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ సూటిగా స్పందించారు. ప్రభుత్వం మారిన తర్వాత ఇది ట్యాక్స్ టెర్రరిజమే అంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

# చివరిశ్వాస వరకు కేసీఆర్తోనే ఉంటా..

- నా మీద రకరకాల రూమర్స్ క్రియేట్ చేస్తున్నారు
- నా కోసం ఓ మంత్రి పదవి కూడా రిజర్వ్ చేశారట
- ప్రతిపక్షంలో ఉండి పోరాటం చేస్తా
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



సోషల్ మీడియా ఫ్రీగా ఉంది కాబట్టి ఇష్టమొచ్చినట్లు పుకార్లు సృష్టిస్తున్నారు.. వాళ్లు పార్టీ మారుతున్నారు.. వీళ్లు పార్టీ మారుతున్నారు అని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు అని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మా జిల్లాలో నా కోసం ఒక మంత్రి పదవికి రిజర్వ్ చేసి పెట్టారట. నా కుమారుడు కార్తీక్ రెడ్డి చెప్పిన మాదిరిగా చివరి శ్వాస వరకు కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో సబిత పాల్గొని ప్రసంగించారు. తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చెల్లెమ్మ అన్నప్పుడల్లా నా మనసు పులకరించిపోతోంది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. గత 20 ఏండ్ల నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. ప్రతిపక్షంలో ఉండి ఎలా పోరాటం చేయాలో మీకు అందరికీ తెలుసు. ప్రజల కోసం పని చేయాలి. ఈ ఎన్నికల్లో మన పార్లమెంట్ ఏరియాలో ఏమన్న ఇబ్బంది ఉంటే చెప్పండి.. పరుగెత్తుకువస్తాం. కేసులకు భయపడేది లేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న తట్టు తాకింది.. దాంతో వెనక్కి వెళ్లాల్సిన అసవరం లేదు. గట్టిగా పని చేసి కాసానిని గెలిపించి, కేసీఆర్ రుణం తీర్చుకుందాం. విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఎవరో మనకు తెలియకపోయినా కేసీఆర్ పంపించారు.. మనం గెలిపించాం. అంతో ఇంతో కాసాని మనతో మమేకమై పని చేస్తూ వస్తున్నారు. ఈ రోజు బడుగుల గొంతుక పార్లమెంట్‌లో వినిపించాలంటే ఆయనను గెలిపించాలి. కార్యకర్తల శక్తి ఏంటో ఇప్పుడు చూపించాలి. కేసీఆర్ అంటే ఏంటి..? కేసీఆర్ సైన్యం ఏంటో చూపించాలి. మాకు వచ్చిన మెజార్టీ కంటే కాసానికి డబుల్ మెజార్టీ రావాలి. ఇవాళ పార్టీ మారుతున్న వారంతా మానవత్వం లేని వారు అని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పనికిరాని ఆకులు రాలిపోతున్నాయి

- కొంతమంది లీడర్లు పోవచ్చు..
- తెలంగాణ రాష్ట్రం ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్ ఉంటది
- ఉద్యమం జరిగే సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఎంతమంది ఉన్నారు?
- రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నారా?
- అమరవీరుల స్థూపం వద్ద ఓ పువ్వు అయినా పెట్టారా?
- ఎమ్మెల్యే హరీశ్ రావు వ్యాఖ్యలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న నాయకులపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని, అలాంటి వారంతా పనికిరాని ఆకుల మాదిరిగా పార్టీని వీడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఇవాళ మన పార్టీ నుంచి కొంతమంది నాయకులు బయటకు పోతున్నారు.. కార్యకర్తలు ఎవరూ వెళ్లడం లేదు. ఎవరైతే మధ్యలో మన పార్టీలోకి వచ్చారో.. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారు. ఇప్పుడు ఎవడైతే పార్టీ నుంచి పోయారో.. రేపు కాళ్లు మొక్కినా పార్టీలోకి రానిచ్చేది లేదని పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఎట్టి పరిస్థితుల్లో వారిని పార్టీలోకి రానిచ్చే పరిస్థితి లేదు. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్టే. ఇది అన్యాయం కాదా..? ఏం తక్కువ చేసింది పార్టీ వారికి.. అన్ని అవకాశాలు ఇచ్చింది. పార్టీకి అండగా నిలబడ్డ నాయకులను, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది ఆకులు రాలేకాలం.. ఇప్పుడు అట్లనే మన పార్టీలో నుంచి కొన్ని పనికిరాని ఆకులు చెత్తకుప్పలో కలిసిపోతున్నాయి. ఆకులు పోయాక మళ్లీ కొత్త చిగురు వచ్చి ఆ చెట్టు వికసిస్తుంది. కొన్ని ఆకులు పోయినట్టు కొంతమంది నాయకులు పోవచ్చు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం, ఈ ప్రాంతం కోసం పని చేసేపార్టీ. అసలు రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా..? ఉద్యమంలో జై తెలంగాణ అనలేదు. ఇప్పుడు కూడా అనడం లేదు. కనీసం ఏనాడైనా అమరవీరుల స్థూపం వద్ద రెండు పూలు పెట్టలేదు. తెలంగాణ మీద ప్రేమ లేదు ఆయనకు. తెలంగాణ కోసం పోరాడింది మనం. రాజకీయంగా లబ్ది పొందేందుకు వారు దుష్ప్రచారం చేస్తున్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అడ్డా.. మెదక్ ఎంపీ స్థానంలో ఇప్పుడు కూడా బీఆర్ఎస్ గెలిచి తీరాల్సిందే. తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో పట్టున పది మంది లేకున్నా.. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి.. రానే రాదు కానే కాదు అన్న తెలంగాణ తెచ్చి పెట్టిండు. తెలంగాణ వస్తదంటే ఆ రోజు ఎవరూ నమ్మలేదు.. కానీ కేసీఆర్ తెలంగాణను తెచ్చిపెట్టిండు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.



# రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయింది

- బిఆర్ఎస్ గురించి మాట్లాడితే సమయం వృధా
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కి బిజెపితోనే పోటీ
- రాష్ట్ర పౌర సరపరా, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:**

రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయిందని, ఆ పార్టీ గురించి మాట్లాడితే సమయం వృధా తప్ప మరేం లేదని, త్వరలో జరుగబోయే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కి బిజెపితోనే పోటీ అని రాష్ట్ర పౌర సరపరా, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా ఉంటుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన వాగ్దాలను నేటికీ నెరవేర్చలేదని, బిజెపికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కాలేశ్వరం అవినీతిపై మాట్లాడే మోడీ కేంద్ర సంస్థలు రుణాలు ఎలా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. మోడీ హాయాంలో ప్రజాస్వామ్యం అన్ని విధాలుగా అణిచి వేయబడిందని, జరుగబోయే లోక్ సభ ఎన్నికల్లో మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుందని, 13,14 స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కువ మెజార్టీ నల్గొండలోనే వస్తుందని, రాహుల్ గాంధీ ఈసారి ప్రధాని కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ నెల 30న నల్గొండ ఎంపీ పరిధిలోని ముఖ్యులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





## చామల కిరణ్ కుమార్‌రెడ్డిని..

# భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

- నియోజకవర్గ కో ఆర్డినేటర్ బట్టు జగన్‌యాదవ్
- మునుగోడు నేతలకో కలిసి 'చామల'కు శుభాకాంక్షలు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్‌పార్టీ యువనాయకుడు, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మునుగోడు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌బట్టు జగన్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్‌హైకమాండ్ భువనగిరి పార్లమెంట్‌అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ప్రకటించిన తర్వాత.. శుక్రవారం ఆయన ఢిల్లీ నుంచి హైదరాబాద్‌చేరుకోవడంతో వారి నివాసంలో కలిసిన జగన్‌యాదవ్‌శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన వంద రోజుల్లోనే.. గత పాలకుల అక్రమాలను బయటకు తీస్తూ.. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ ప్రజారంజక పాలన అందిస్తోందన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ ను కుంగదీసేందుకు ఈడీ, ఐటీ, సీబీఐ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయడం దుర్మార్గమన్నారు. అయినా దేశ ప్రజలు కాంగ్రెస్ కే జై కొడుతుండడంతో.. కాంగ్రెస్ ను ఎదుర్కోలేక పార్టీ అకౌంట్లను స్థంభింపజేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దేశంలో ఇండియా కూటమి విజయం సాధిస్తోందని, రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు వంగూరు యాదయ్య, వంగూరి హరికృష్ణ, ప్రభాకర్, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీను శ్రీశైలం తదితరులు ఉన్నారు.





# సేవకు మారు పేరు ఝాన్సీ రెడ్డి

- కాకిరాల హరిప్రసాద్

**తొర్రూరు, విశాలభారతి**: అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇసుక గ్రానైట్ ఇతర దందాలు చేసే సంస్కృతి ఝాన్సీ రెడ్డికి లేదని పిఎసిఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్ అన్నారు.తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి లతో కలిసి కాకిరాల హరిప్రసాద్ మాట్లాడారు. సేవే పరమార్ధంగా రాజకీయాల్లోకి వచ్చిన ఝాన్సీ రెడ్డిపై పలువురు అసత్య ఆరోపణలు చేయడం దారుణమన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఇసుక దందా మైనింగ్ దందా భూదందా లు చేస్తుందని ఝాన్సీ రెడ్డి పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆమె జీవిత చరిత్ర తెలిస్తే ఎవరు ఆమెపై బురద చల్లబోరన్నారు. నిజాయితీగా పైసా పైసా సంపాదించుకున్నారని, ఆమెకు ప్రజల రక్తం పీల్చే కుసంస్కృతి లేదన్నారు. బీఆర్ఎస్ నేతలకు, ఇతర నాయకులకు అక్రమ ఆదాయంపై ఆలోచనలు ఉంటాయే కానీ నిస్వార్థ నాయకురాలికి ఉండవన్నారు. ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో ఎమ్మెల్యేగా పోటీ చేద్దాం అనుకున్న ఝాన్సీ రెడ్డికి పౌరసత్వ సమస్య రావడంతో వారసత్వాన్ని బరిలోకి దించి న్యాయాన్ని గెలిపించుకుందని గుర్తు చేశారు. ఎవరైనా ఆరోపణలు చేసినప్పుడు ఆధారాలు చూపించాలన్నారు. సూర్యుడిపై ఉమ్మేస్తే అది వారిపైనే పడుతుందని గుర్తెరగాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ఝాన్సీ రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని, వారి సంకల్పానికి ప్రజలు సహకారం అందించాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్, మచ్చ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మరిపెడ ప్రెస్ క్లబ్ సభ్యులు

- సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



**మరిపెడ, విశాలభారతి:** ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదులుగా జర్నలిస్టులు నిరుస్తారని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ పట్టణంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎమ్మెల్యేను కలవగా ప్రెస్ క్లబ్ కమిటీని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.ప్రభుత్వ పథకాలను మారుమూల పల్లెలకు చేరవేయడంలో విలేకరుల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ యాజమాన్యాలను ధిక్కరించి మరి ఉద్యమానికి స్థానిక జర్నలిస్టులు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్ల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే అర్హులైన స్థానిక జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వారి అభ్యున్నతి కోసం మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు గండి విష్ణు, అధ్యక్షుడు పర్వతం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మారం అనంతరాములు, కోశాధికారి బోడ పట్ల సతీష్ లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, ఐలమల్లు, రవినాయక్,అనంత సాయి ,సీనియర్ జర్నలిస్ట్ దాసరోజు బాలకృష్ణ, రేఖ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట బాలిక సంచలనం

- అన్రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్ ది వరల్డ్ 2024 ఫైనల్స్ లో సత్తా చాటిన సూర్యాపేట బాలిక
- బాలిక ను అభినందించిన సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి**: ప్రతిభకు ఏదీ అడ్డురాదు మట్టిలో కూడా మాణిక్యాలు ఉంటాయని నిరూపిస్తుంటారు. కొందరు ఆ కోవకు చెందిన బాలిక సూర్యాపేటకు చెందిన కప్పల ఇందిర. అకుంఠిత దీక్ష, నిరంతర సాధనతో ప్రతిష్టాత్మమైన కమిషన్ ఫర్ ఉమెన్ చెస్, వరల్డ్ చెస్ ఫెడరేషన్ ఫిడే సంయుక్తంగా టోర్నలో వేదికగా నిర్వహించిన క్వీన్స్ ఆన్లైన్ ఫెస్టివల్ 2024 లో రాడికల్ చెస్ అకాడమీకి చెందిన కప్పల ఇందిర. అండర్ 16 విభాగంలో ఏడు కు ఆరు రౌండ్లు గెలిచి ఫైనల్ కు ఎంపిక అయింది. లీగ్ దశలో 193 దేశాల క్రీడాకారులు పాల్గొనగా, ఆసియా, యూరప్, అమెరికా ఆఫ్రికా ఖండాల నుంచి 400 పైగా క్రీడాకారులు పాల్గొన్నట్లు, లీగ్ దశలో ఏడుకు ఆరు పాయింట్లు గెలిచి ఫైనల్ కు అర్హత సాధించిందని కోచ్ ఎడవెల్లి అనిల్ కుమార్ తెలిపారు. ఈ విజయం పట్ల సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే వెంటనే స్పందించి ఫైనల్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించి ఇందిరను అభినందించారు. ఇందిరా అసమాన ప్రతిభ పట్ల రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆనందం వ్యక్తం చేసింది. బాలికను తోటి క్రీడాకారులు, తల్లిదండ్రులు అభినందించారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరగాలి

- సాయుధ బలగాలతో కవాతు నిర్వహించిన డిఎస్పి

**చిట్యాల, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు భరోసా కల్పించేలా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో 50మంది ఐటిబిపి బలగాలు (ఇండో టిబిటెన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) చిట్యాల నార్కట్పల్లి ఎస్సైలు, సిబ్బంది తో కలిసి డిఎస్పీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలీసులు భద్రత కల్పిస్తారని ప్రజల్లో ఉన్న భయాం దోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియో గించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కైగూరి నాగరాజు, ఎస్ ఐ లు చిట్యాల ఎస్ఐ సైదాబాబు, నార్కట్ పల్లి ఎస్ఐ అంతిరెడ్డి, పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధి చామల గెలుపు తథ్యం

- ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి



**రామన్నపేట, విశాలభారతి:** భువనగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని రామన్నపేట మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో నకిరేకల్ నియోజకవర్గంలో డైనమిక్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త కష్టపడి లక్ష మెజార్టీతో గెలుపు సాధిస్తామని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.



# యేసుక్రీస్తు మానవుల విమోచన క్రయదనమే గుడ్ ఫ్రైడే

- బిషప్ దుర్గం ప్రభాకర్-కరుణ శ్రీ
- సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టణ కేంద్రం లోని 4 వ వార్డు నందు బేతెస్థ ప్రార్ధన మందిరంలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనా నిర్వహించినారు. సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ప్రజలు ఆరాధిస్తున్న దేవుడు యేసు క్రీస్తూ అనీ, శిలువలో ప్రేమ ను గూర్చి ప్రపంచానికి బోధించారని అన్నారు. గుడ్ ఫ్రైడే అనగా క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవ మత విశ్వసులకి , ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినమని గుర్తు చేశారు. ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర ్ఆది వారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తూ మానవాళి పాపములు క్షమించబడుటకొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంను అర్పించుకొన్నాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్ యం పి హెచ్ హెచ్ మోజెస్, కొమ్ము హోసన్నా, బుడిగే నాగరాజు,పేతురు, ఆదిమళ్ళ బాబు, వల్లెపు సురేష్, యడవెల్లి యేసుపాదం, మిర్యాల కళింగ రెడ్డి, మామిడి కిరణ్, అబ్రాహాము, మీసాల పద్మ,కుంచం వెంకన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు రాజకీయ అవకాశాలు కల్పించాలి

- జిల్లాలో దళితులకు ఎక్కడ చూసినా అవమానాలే
- బోడ రమేష్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు



**మణుగూరు, విశాలభారతి :** దళిత సామాజిక వర్గానికి కూడా రాజకీయ అవకాశాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా కమిటీ సభ్యులు బోడ రమేష్ అన్నారు. ఆదివారం నాడు మణుగూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సామాజిక సమానత్వం కాంగ్రెస్ పార్టీ పాటించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో అది సాధ్యమౌతుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే అందులో 4 నియోజకవర్గాలు పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు,గిరిజన రిజర్వేషన్ కలిగి ఉన్నాయి. అందులో గిరిజనులు మాత్రమే పోటీచేసే అవకాశం ఉంటుందన్నారు. ఒక్క నియోజకవర్గం జనరల్ గా కొత్తగూడెం ఏర్పడింది దానిలో ఓ సి లు, బీసీ లు పోటీపడి పలు పర్యాయలు శాసనసభ్యులుగా ఉన్నారన్నారు. కాబట్టి ఇటు గిరిజన శాసనసభ్యులు అటు ఓ సి, బీసీ శాసనసభ్యులు తో గత దశాబ్దం నుండి ఇదే జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని విధాలు గా ఆలోచన చేసి ఈ ప్రాంతంలోని దళిత సామాజిక వర్గానికి కూడా రాజకీయ అవకాశాలు కల్పించాలని దళితులు ఎదురుచూస్తున్నారని వారు అన్నారు.

# పాప విముక్తులుగా చేయడానికే క్రీస్తు అవతరించాడు

- రెవరెంట్ ఫాదర్ అరిక జోనేష్



**గరిడేపల్లి, విశాలభారతి :** మానవాళిని పాప విముక్తులను చేసేందుకే అవనిపై అవతరించాడని రెవరెంట్ ఫాదర్ అరిక జోనేష్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని సెయింట్ మేరీస్ చర్చి లో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణామయుడి జననం విశిష్టమైందని మరణ విధానమూ సాటిలేనిదని అన్నారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ప్రపంచవ్యా ప్తంగా ప్రసిద్ధి చెందిన పర్వదినాలని శిలువపై తన రక్తాన్ని చిందించి దీన జనోద్ధరణ కోసం తనకు తానుగా అర్పించుకున్న రోజును గుడ్ ఫ్రైడే గా, మూడో రోజు తిరిగి పునరుత్థానమైన ఆదివారాన్ని ఈస్టర్గా వ్యవహరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవరెంట్ ఫాదర్ జోసెఫ్, రెవరెంట్ ఫాదర్ నరేష్, సిస్టర్స్ జైమోల్, అనూష, మేరీ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు



**నల్లగొండ, విశాలభారతి:** యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడడం జరుగుతుందని అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్ వల్ల ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని కావున యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారి పైన పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని క్రికెట్ బెట్టింగ్ పాల్పడం అత్యంత ప్రమాదకరమని, వినోదం కొరకు ఆడే ఆటను వినోదంగానే చూడాలని, అంతేకానీ ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైన ఈలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 గానీ సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం తెలపాలని కోరారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి**: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి ,కోదాడ నియోజక వర్గంలోని యస్.యస్. టి ఆదికారులు విధులలో నిర్లక్ష్యం వహించినందుకు గాను, పదిమంది అధికారులకు మెమోలు జారీ చేయనైనదని , జిల్లా కలెక్టర్ నిర్వహించిన వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు 13 మంది పాల్గొనకపోవడం వలన వారికి హెచ్చరిక మెమోలు జారీ చేయనైనదని కలెక్టర్ వెల్లడించారు. అదేవిదంగా కోదాడ నియోజక వర్గంలో నలుగురు, తుంగతుర్తి నియోజకవర్గంలో ఆరుగురు ఎస్ఎస్ టిటీం అధికారులు సరైన రీతిలో విధులు నిర్వహించకపోవడంతో విధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తూ మెమోలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.




# యూనియన్ బలోపేతానికి కృషి చేస్తాను

- టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య

**తొర్రూరు,విశాలభారతి**: వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, బండి విజయ్, కోశాధికారి ఆర్ వెంకటేష్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ల సమక్షంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని పలువురు వర్కింగ్ జర్నలిస్టుల సమక్షంలో కొమ్మనబోయిన యాకయ్యకు నియామక పత్రాన్ని అందజేసినట్లు యాకయ్య తెలిపారు. స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల 2021లో జరగాల్సిన మహాసభ ఆలస్యంగా జరగడం వల్ల జిల్లాలో సంఘం కాస్త వెనుకబడి ఉండడం మాట నిజం రానున్న రోజుల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయడమే కాకుండా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు.

# జీసస్ మీ కష్టాలన్నింటినీ తొలగిస్తాడు



**పాలకీడు, విశాలభారతి:** మానవాళి పాపాల కోసం యేసు చేసిన త్యాగాన్ని ప్రతిబింబించడానికి, , గుర్తుంచుకోవడానికి ఇది గొప్ప రోజు పాలకీడు మండలంలోని మహంకాళి గూడెంలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ డి . సుధాకర్ గుడ్ ఫ్రాయిడే గురించి మాట్లాడుతూ ఏసుప్రభువుకు శిలువ వేసిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే జరుపుకుంటారు. ప్రపంచం వ్యాప్తంగా క్రైస్తవ సమాజం జరుపుకునే గుడ్ ఫ్రైడే, యేసు క్రీస్తు శిలువ మరణాన్ని స్మరించుకుంటుంది. మానవాళి పాపాల కోసం యేసు చేసిన త్యాగాన్ని ప్రతిబింబించడానికి, ప్రార్థించడానికి, గుర్తుంచుకోవడానికి ఇది గొప్ప రోజు.ఈ ప్రత్యేకమైన రోజున స్నేహితులు, కుటుంబ సభ్యులు సమావేశమైనప్పుడు హృదయపూర్వక శుభాకాంక్షలు, సందేశాలు, కోట్లను పంచుకోవడం గుడ్ ఫ్రైడే స్ఫూర్తిని పెంచుతుంది. క్రైస్తవ విశ్వాసం ప్రకారం, ఈ రోజున ప్రేమ, త్యాగానికి ప్రతీక అయిన యేసును స్మరించుకోవడం ఒక ముఖ్యమైన విధి.అని మెసేజ్ ఇచ్చారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు కారపాటి మరియాదాసు, సుందర్ రావు, రవి, ప్రకాశం, చింటు, కర్ణాకర్, లక్ష్మణ్, మరియు పిల్లలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి గ్రామ శాఖ ఎన్నిక

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని ఎల్లంబావి గ్రామంలో బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షుడు అధ్యక్షులు చినుకాని మల్లేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో గ్రామ శాఖ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎల్లంబావి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులుగా పొట్టబత్తిని బాలరత్నం, ప్రధాన కార్యదర్శిగా కంకల భాస్కర్, ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా తోటి శివ, బాలం వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా బాలం రాజశేఖర్ రెడ్డి, బాలం అశోక్, కంకల రామలింగం, కంకల గణేష్, కంకల మహేష్, పాలెం రోహిత్, చెరుకుపల్లి శివ, కంకల కిష్టయ్య, పెనుగొండ రాకేష్, కొయ్యడ వేణు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంది ధాన్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు కంది లక్ష్మారెడ్డి, కరింకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు ఉచిత ఆటో సర్వీస్ ప్రారంభం

**బెల్లంపల్లి, విశాల భారతి:** సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ సెంటర్లలో దించుటకు వస్తున్న వారి తల్లిదండ్రులకు బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత ఆటో సర్వీసులను యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు. ఈ సదర్భంగా గత సంపత్సరంలో కూడా ఉచిత ఆటో సర్వీస్ని అందించాం. అదేవిధంగా ఈ సంవత్సరంలో కూడా ఆటో సర్వీస్ను ప్రారంభించాం. ఈ అవకాశాన్ని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, బెల్లంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ కమిటీ సభ్యులు ఆటో డ్రైవర్లు తెలియజేశారు. విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం జరిగిన కూడా, విద్యార్థుల పట్ల ఆటో డ్రైవర్లు ప్రతి సంవత్సరం ఉచిత ప్రయాణాలు ఎగ్జామ్ సెంటర్ ల వరకు ఏర్పాట్లు చేస్తున్నారని, వారికి మా తరపున ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ లీడర్స్, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎఫ్ క్లెయిమ్స్ పై గీతంలో చర్చాగోష్ఠి




**పటాన్ చెరు,విశాలభారతి:** భవిష్య నిధి ,క్లెయిమ్ చట్ట బద్ధమైన అంశాల పునరావలోకనంపై శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో చర్చాగోష్ఠి జరిగింది. హైదరాబాద్ ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (హెచ్ఐపీఏ) నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎఫ్ క్లెయిమ్, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్సీ కోడ్, 2016 (ఐబీసీ) గురించి సవివరంగా చర్చించి, వాటికి పరిష్కార మార్గాలను చూపారు. పటాన్ చెరు ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్1 విశాల్ అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొన ఈ కార్యక్రమంలో, చార్టర్డ్ అకౌంటెంట్, ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ మల్లికార్జున్ ప్రారంభోపన్యాసం చేశారు. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్సీ కోడ్, 2016 (ఐబీసీ) పథకం గురించి కంపెనీ సెక్రటరీ, ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ మహదేవ్ తిరునగరి అవగాహన కల్పించారు. ఉద్యోగుల భవిష్య నిధి ప్రభావం గురించి న్యాయవాది, కంపెనీ సెక్రటరీ షేక్ గౌస్ చర్చించారు. పీఎఫ్ క్లెయిమ్ లపై కేసులు, చట్టాలపై కాస్ట్ అకౌంటెంట్, ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ ఈఎస్ఎస్ఆర్ మూర్తి అవగాహన కల్పించడమే గాక అందులో ఎదురయ్యే సమస్యలను ఎలా సరిష్కరించుకోవాలో వివరించారు. సహజంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాలుపే ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్, న్యాయవాది హరిప్రసాద్ అవలోకనాన్ని అందించడం ద్వారా ఈ చర్చాగోష్ఠిని ముగించారు. ఈ చర్చాగోష్ఠిలో హెచ్ఎపీఏ సభ్యులు, ఉద్యోగుల భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయం పటాన్ చెరు బర్కత్ పుర, మాదాపూర్, కూకట్ పల్లి అధికారులు పాల్గొన్నారు. వారంతా, ఆచరణాత్మక జ్ఞానం, పలు కేసులు, వాటిని పరిష్కరించే విధానాలు, సీఎఫ్ క్లెయిమ్లు వంటి వాటిపై లోతైన అవగాహనను పొందారు. కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ పాల్గొన్నారు.

## వెనక్కు వెళ్లిన నిధులు.. తిరిగి తెచ్చిన ఎమ్మెల్యే

- **పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు కసరత్తు**



**వనపర్తి, విశాల భారతి:** గతంలో శిథిలావస్థలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను పునరుద్ధించేందుకు నిధులు రావడం, సకాలంలో పనులు చేపట్టకపోవడంతో వచ్చిన నిధులు వెనక్కి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ముఖ్యమంత్రి చొరవతో మంజూరైన రూ.85.50 కోట్ల నిధులను, నియోజకవర్గ అభివృద్ధి కోసం మళ్లీ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో మంజూరైన నిధులు సకాలంలో పనులు చేయకపోవడంతో రద్దయ్యాయిని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించి క్యాన్సల్ అయిన నిధులను రూ.85.50 కోట్లను తిరిగి మంజూరు చేయించారు. ఈ నిధులను రోడ్ల అభివృద్ధితో పాటు పాలిటెక్నిక్ భవనం, బాలుర, బాలికల వసతి గృహాల ఏర్పాటుకు ఖర్చు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూరిపై ప్రత్యేక శ్రద్ధ వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



## క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే క్రాస్ ర్యాలీ

**కూకట్ పల్లి,విశాలభారతి**:గుడ్ ఫ్రైడే సందర్భంగా సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టర్ రేవ్. ఎ. శ్రీనివాస్ దైవ పార్థనాల నడుమ కార్యక్రమం ప్రారంభమైంది, గుడ్ ఫ్రైడే సందర్భంగా మానవాళి మనుగడ కోసం సిలువ మరణం పొందిన యేసుక్రీస్తు స్మరించుకున్నారు. ప్రేమ, దయ, జాలి, కృప, కరుణ యేసుక్రీస్తు మానవాళికి అందించిన సందేశాలుగా పాస్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మానవాళి మనుగడ కోసం యేసుక్రీస్తు సిలువ మరణం పొంది తిరిగి లేచిన కథాంశంతో నిర్వహించిన క్రాస్ ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. స్థానిక ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సనత్ నగర్ పురవీధుల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ లోని మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సిఎస్ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్లెమెంట్, జెరుషం ప్రకాష్, జోవార్ కెన్నేడీ, రాజగోపాల్ పర్యవేక్షణలో కొనసాగింది.



## మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీదే

- **కాషాయ జెండా ఎగడం ఖాయం**
- **ఈటెల రాజేందర్**

**విశాలభారతి కంటోన్మెంట్ ,సికింద్రాబాద్:** నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అవుతారని, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్ గిరిలో నిర్వహించిన మోడీ రోడ్ షోలో మోడీనీ ప్రజలు ప్రేమతో ఆదరించారో ఈటల గుర్తు చేశారు. మల్కాజ్గిరి ప్రజలను చూసి ముగ్ధుడై అయినా మోడీ, మల్కాజ్గిరి లో బిజెపి అభ్యర్థి గెలవడం ఖాయమని, అనేక సభలలో వెల్లడించిన విషయం తెసిందే. తెలంగాణలో 12 పార్లమెంటు సీట్లు గెలుస్తాయని మోడీ తెలిపారు. మల్కాజ్ గిరిలో నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని తాను గెలిచిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. మల్కాజ్ గిరి పార్లమెంటులో సర్వేలకు అందని విధంగా బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ వివిధ సంఘాల నాయకులు ముక్కుముడిగా ఈటల రాజేందర్ కు మద్దతు ఇస్తున్నారని ఆయన తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరినియోజకవర్గన్ని ఏమి అభివృద్ధి చేయలేదని, జిహెచ్ఎంసి ఎన్నికలలో, అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఒక్క సీటు గెలవలేదని హెద్దేవా చేశారు. బిజెపి పార్టీ కోసం ఈటెల రాజేందర్ కోసం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## మెదక్ సీటును సోనియమ్మకు బహుమతిగా ఇస్తాం

- **కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**
- **కాంగ్రెస్ ఇంచార్జి దీపా దాస్ మున్షీ తో నీలం మధు భేటీ**

**పటాన్ చెరు,విశాలభారతి;** జరగబోయే ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుని సోనియా గాంధీకి బహుమతిగా ఇస్తామని ఆ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షితో ఆమె నివాసంలో శుక్రవారం నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందిరాగాంధీ లాంటి మహోన్నత నేత ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని తనకు కేటాయించడం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి రుణపడి ఉంటానని తెలిపారు. తనకు టికెట్ రావడానికి సహకరించినందుకు ఆయన దీపా దాస్ మున్షికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో మెదక్ పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల నేతలను కలుపుకొని ఎన్నికల్లో




## ఘనంగా ప్రతిబింబ్ థీమ్ డే వేడుకలు

**కూకట్ పల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీలోని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో శుక్రవారం స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రతిబింబ్ థీమ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తరగతుల వారీగా మూడు రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయని. తెలిపారు. ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి, వారికి సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇంగ్లీష్ కాన్సెప్ట్, డాన్స్ ప్రోగ్రామ్స్, స్కిట్ ప్రోగ్రామ్ లలో ఆసక్తిగా విద్యార్థులు పాల్గొన్నారు. స్టేజ్ ఫియర్, బాడీ లాంగ్వేజ్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, అదేవిధంగా విద్యార్థుల సబ్జెక్టుల నుండి పలు అంశాలను తీసుకొని, వాటికి స్పీకింగ్ అండ్ డాన్సును జోడించి వినూత్న ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో భాగంగా వాటర్ సైకిల్, ఫైవ్ ఎలిమెంట్, ఎలక్ట్రో మాగ్నెటిజం, జంక్ ఫుడ్స్, సేవ్ సాయిల్, సేవ్ గంగా, మ్యాథ్స్ మ్యాజిక్, ట్రాఫిక్ సిగ్నల్, ఫండమెంటల్ రైట్స్, వివిధ రకాల వృత్తులు, సోలార్ సిస్టం, పార్ట్స్ ఆఫ్ స్పీచ్ , సేవ్ బర్డ్స్ వంటి వాటి గురించి ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ వేడుకకు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు తో పాటు వారి సతీమణి సురభి దుర్గా వాణి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని, ఇన్చార్జ్ లు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సామాజిక న్యాయానికి టీడీపి బాటలు వేసింది

- **ఓయూ పీహెచ్డీ విద్యార్థి తలారి**
- **ఓయూలో టీడీపీ 42వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** సామాజిక న్యాయనికి టీడీపి పార్టీ బాటలు వేసిందని చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఓయూ పీహెచ్డీ విద్యార్థి తలారి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో టీడీపి 42వ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికంగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వెజ్ బిర్యానీ ఫ్యాకేట్స్ పంపిణీ చేశారు.సంక్షేమ పథకాలకు బాటలు వేసి సామాజిక న్యాయానికి పునాదులు వేసిన సామాజిక స్ఫూర్తితో డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేసిన నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న పార్టీని బలోపేతం చేస్తు ముందుకు తీసుకు పోతున్న గొప్ప అడ్మినిస్ట్రేటర్ చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు బాధ్యతగా భరోసాతో మరియు హుందాగా ఉండే బాబుకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు శివ శంకర్, బీసీ సెల్ హైదరాబాద్ సిటీ ఉపాధ్యక్షులు మంద వేంకట స్వామి, ముద్ద గణేష్, కొటేశ్వర్ రావు, చప్పిడి గోపీ,సి.యచ్. వీరబాబు, ప్రభాకర్ మాదిగ, బాలేబొయిన.గోపీ గౌడ్, ఐతనబొయిన గోపీ ముదిరాజ్, రాజు, అనిల్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.




## వ్యాపార లైసెన్స్ లు పునరుద్ధరించుకోండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** 20242025 ఆర్థిక సంవత్సరానికి గాను ట్రేడ్ లైసెన్స్ లు ఈనెల 31వ తేదీ లోపు పునరుద్ధరించుకోవాలని (రెన్యూవల్) వ్యాపారులకు కమిషనర్ సత్యనారాయణరెడ్డి సూచించారు. ఏప్రిల్ 1 వ తేదీ తర్వాత రెన్యూవల్ చేసుకుంటే 25% పెనాల్టీ విధించబడుతుందన్నారు. వ్యాపారస్తులు సహృదయంతో మార్చి 31 లోపు తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలన్నారు. శుక్రవారం స్వచ్ఛందంగా కార్యాలయానికి వచ్చి రెన్యువల్ చేసుకున్న మల్లిఖార్జున టైల్స్, డక్కన్ బావర్చి, శ్రీసాయి మోటార్స్, న్యూ బెస్ట్ బావర్చి, తులిప్స్ హోటల్, ఇమామి గోడౌన్స్, శ్రీనివాస ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రతినిధులు కమిషనర్ సత్యనారాయణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది భానుమతి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు సిలువ యాగంతోనే మానవాళికి పాప విముక్తి

- **కుర్మిద్ద ఎంబీ కర్మేల్ చర్చ్ పాస్టర్ కె.దినాకర్**
- **కుర్మిద్దలో భక్తి, శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఏసుక్రీస్తు సిలువ యాగంతోనే మానవాళికి పాప విముక్తి కలిగిందని కుర్మిద్ద ఏంబీ కర్మేల్ చర్చ్ పాస్టర్ కె. దినాకర్ అన్నారు. గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలోకి ఎంబీ కర్మేల్ చర్చిలో శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినాకర్ మాట్లాడుతూ ఎంతో అద్భుతంగా జరుపుకుంటున్న గుడ్ ఫ్రైడే ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటల ద్వారా క్షమాగుణం, బాధ్యత, ప్రేమ, పాపపుఒప్పుకోలు, దయాగుణాలు అలవర్చుకోవాలని తెలిపారు. పాపుల కోసమే ఏసుక్రీస్తు జన్మించి సిలువలో రక్తం చిందించి ప్రాణాలర్పించినట్లు తెలిపారు. పాపపు జీవితాన్ని వదిలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచిన పరలోకం చేరాలని బోధించారు. ఏసుక్రీస్తు మానవాళిలై చూపిన ప్రేమ, త్యాగము, అందరూ గ్రహించి సాటి మనుషులను కూడా అలాగే ప్రేమతో చూడాలన్నారు. ఏసుక్రీస్తు మానవాళి రక్షణ కొరకు సిలువపై తన విలువైన రక్షము చిందించి పరమాపదించిన రోజునే ప్రపంచమంతా గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటమన్నారు. దైవ కుమారుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు మానవాళి పాపాల నుంచి విముక్తి చేయబడ్డడానికి త్యాగానికి ప్రతీక ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు సిలువ త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే గుడ్ ఫ్రైడే అని అన్నారు. అనంతరం ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి ఆర్ఎస్పీ సైన్యం

- **గాడిద దామోదర్**

**భద్రాచలం, విశాలభారతి:** దుమ్ముగూడెం మండలంలో ఇటీవల జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కొప్పుల నీలం , సావిత్రి వృద్ధ దంపతులకు ఆర్.ఎస్.పి అభిమానులు వారి వంతు సహాయంగా వృద్ధ దంపతులకు రైస్ నిత్యావసరాలతో పాటు పలు వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గాడిద దామోదర్ మాట్లాడుతూ.. నిరుపేదలైన వృద్ధ దంపతులు ఇల్లు కోల్పోయి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని తమ వంతుల సహకారం అందించామని అలాగే స్వచ్ఛంద సంస్థలు వివిధ పార్టీలవారు ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రభుత్వం వెంటనే స్పందించి లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందించాలని పక్కా గృహాన్ని మంజూరు చేసి కట్టించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవీ రమణ మాట్లాడుతూ ఎండాకాలం వచ్చింది కాబట్టి ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం స్పందించి దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఫైర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సోడే వీరస్వామి ఇల్లందల శేషు కొప్పుల శేఖర్ , పొడుతూరి రవీంద్ర ప్రసాద్ ఈటె వీర్రాజు ఈటె క్రాంతి పాల్గొన్నారు.

## తాళ్లసింగారంలో వ్యక్తి మిస్సింగ్



**నూతనకల్, విశాలభారతి:** మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన నాగయ్యనే వ్యక్తి వయసు 38 మతిస్థిమితం సరిగ్గా లేపోవడంతో ఈనెల 5వ తేదీ సాయంత్రం సుమారుగా ఆరు గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఇప్పటివరకు తిరిగి రాలేదు. అని నూతనకల్ ఎస్సై సైదులు తెలియజేశారు , ఎస్సై మాట్లాడుతూ నాగయ్య అమ్మ వెంకటమ్మ ఫిర్యాదు మేరకు నూతనకల్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం అయినది అని తెలియజేశారు.




## తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం పార్టీ

**బెల్లంపల్లి, విశాల భారతి:**తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు మణిరామ్ సింగ్ మాట్లాడుతూ.. తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి పరిపాలన ప్రజల వద్దకు తీసుకువెళ్లారన్నారు. అదేవిధంగా సింగరేణిలో ఎవ్వరు చేయనటువంటి గొప్ప కార్యం పరుగు పందెంలో అందరికీ సింగరేణి ఉద్యోగాలు వచ్చేటట్టు నియమాకాలు చేశారని అన్నారు. ఉద్యోగం పొంది, రిటైర్ అయి తమ పిల్లలకు కూడా ఆ ఉద్యోగాలు ఇప్పుడు వస్తున్నాయి అంటే, అది తెలుగుదేశం గొప్పతనం అని తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీ స్థాపించి ప్రజల మంచి కోసం పోరాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోటి మణి రామ్ సింగ్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి జనరల్ సెక్రెటరీ ఓ జీవరత్నం, జిల్లా కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

- **కొనుగోలు కేంద్రాలను వేంటనే ఏర్పాటు చేయాలి**
- **మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**బాల్కొండ, విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి వరి కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమ్‌గల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల పక్షాన పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి క్వింటాలు వరి రూ.2700 కు కొనుగోలు చేయాలని,అలాగే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే రైతుల దగ్గర ప్రతి గింజ కొనాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 2200 ధర ఉంది,500 రూపాయల బోనస్ తో క్వింటాలు కు 2700 రూపాయలు రైతులకు చెల్లించాలి లేకుంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగొద్దు అని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు మండలాల్లో అగ్రస్ పాడినట్టు ఆఫీస్ లు పంచుకొని పైరవీలు చేస్తూ డబ్బుల సంపాదన తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవటం లేదని తెలిపారు. ఎన్నికల ముందే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయటం లేదు కాబట్టి రైతులు, ప్రజలు ఆలోచించి ఈ ఎంపీ ఎన్నికల్లో ఓట్లతో మనం కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబితేనే ప్రభుత్వానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అన్న భయం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, మోర్తాడ్,భీమ్‌గల్, కమ్మర్ పల్లి మండల నాయకుల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రెస్టారెంట్ ప్రారంభించనున్న ఆశాదిప్ రెడ్డి

- **సీఎం సోదరుడు తిరుపతి రెడ్డికి ఆహ్వానం**

**కల్వకుర్తి, విశాల భారతి:**హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్ 10 లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి ఆశాదీప్ నూతనంగా ఏర్పాటు చేసిన 'హైరా కిచెన్'రెస్టారెంట్ ఏప్రిల్ 12న ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి పాల్గొనాలని కోరుతూ శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేసారు.



## రక్తదానం మహా ప్రాణదానం...

- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, విశాల భారతి :**మనిషి నిజ జీవితంలో సాటి మనిషికి రక్తదానం చేయడం మహా ప్రాణదానం అవుతుందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడు తనయుడు , బిఆర్ఎస్ యువ నాయకుడు శ్రీకర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ప్రస్తుత వేసవికాలంలో రక్త నిల్వలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో శ్రీకర్ గౌడ్ జన్మదిన వేడుకలతో పాటుగా రక్తదానం చేయడం యువతకు ఆదర్శంగా నిలుస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండార్ కృష్ణ, మాధవరెడ్డి, జోహెబ్, తోట శీను, శేఖర్ గౌడ్ యువసేన సభ్యులు, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కరువు ఇచ్చిన పాపం బిఆర్ఎస్ పార్టీదే

- **తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి**
- **ఈ సారి ఎండల తీవ్రత ఎక్కువైంది**
- **జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి, విశాల భారతి:**గత బిఆర్ఎస్ పాలకుల వల్లే లోటు బడ్జెట్, అవినీతి అక్రమాలు, కరువు కటక్షాలు దాపరిచాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత ఏడాది కన్నా ఈ ఏడాదిలో 42 డిగ్రీల వరకు ఎండ తీవ్రత ఎక్కువైందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటిని ఎక్కువ మటుకు వృధా చేస్తున్నారని , అలా చేయడంవల్ల తాగునీరు అవసరం ఉన్న వాళ్లకు ఇబ్బందులు తలెత్తుతా అన్నారు. నియోజకవర్గంలో 219 హ్యాబిటేషన్ ద్వారా 25వేల 40 కిలో లీటర్లను సరఫరా చేయాల్సి ఉండగా, 19439 కిలో లీటర్ ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పెబ్బేరు మండలంలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, తాగునీటిని పొదుపుగా వాడుకుంటే వేసవికాలం మొత్తం ఇబ్బందులకు అంతగా తావుండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరువు వచ్చింది అనడం బిఆర్ఎస్ నాయకులకు సబాబ్ కాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, ఓబిసి జిల్లా చైర్మన్ కోట్ల రవి, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక

**వనపర్తి, విశాల భారతి:**వనపర్తి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రాములు మాట్లాడుతూ.. 1982లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుజాతి గౌరవాన్ని భారతదేశ శిఖరాలపై జెండాను ఆవిష్కరించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కిందని ఆయన కొనియాడారు. 42వ తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న నాయకులకు జెండాను మోసిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు .ఈ వేడుకలలో తెలుగుదేశం నేతలు హోటల్ బలరాం, మేదరి బాలయ్య , ఎండి దస్తగిరి, నందమూరి బాలకృష్ణ అభిమాని దస్తగిరి, డి .బాలరాజ్ , కొత్త గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ఆంజనేయ గజస్తంభ ప్రతిష్ట యాగానికి ఆహ్వానం

**బెల్లంపల్లి, విశాల భారతి**:బెల్లంపల్లి మండల్ బుధాఖుర్దు గ్రామపంచాయతీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట యాగం ఏప్రిల్ 1న జరగనుంది. కావున బుధాఖుర్దు గ్రామానికి ముఖ్యఅతిథిగా రావాలని జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లయ్య, బెల్లంపల్లి అధికార ప్రతినిధి బత్తుల రవి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులకు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామికి ఈ ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డొల్కాని సత్తన్న , టౌన్ మైనార్టీ నాయకులు గౌస్ బాయ్, మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేట్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేస్తున్న వాళ్లను అధిష్టానం గుర్తించాలి

- **పరుష పాకుల శేఖర్**



**కల్వకుర్తి, విశాల భారతి:**ఏళ్ల కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అధిష్టానం గుర్తించి పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించాలని బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు వర్షపాకుల శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత పది సంవత్సరాలుగా నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎత్తిన జెండా దించకుండా అధికారం ఉన్నా లేకపోయినా, పదవులు ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కోసమే కష్టపడి పనిచేసిన వాళ్ళను పార్టీ గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఇప్పటికి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కోసం చెమటోడ్చి కష్టపడి గెలుపు దిశగా నడిపించిన వాళ్ళు ఎందరో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి

- **ఎస్సై జన్ను ఆరోగ్యం**



**సైదాపూర్, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్సై జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ..వేసవికాలం సందర్భంగా ఒంటిపూట బడులు ప్రారంభం కావడంతో ఎంతో మంది చిన్నారులు, యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు వెళ్లి ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణలు కోల్పోయే ప్రమాదం ఉందనీ అన్నారు. కావున పాఠశాల నుండి వచ్చిన తమ పిల్లల పై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ జన్ను ఆరోగ్యం మండల ప్రజలకు సూచించారు. రోజువారీగా వచ్చే సమయానికి పిల్లలు రాకపోతే ఎక్కడికి వెళ్లారు అనే విషయాలు తెలుసుకోవాలని ఆచూకీ తెలియకపోతే వెంటనే పోలీస్ డయల్ 100కు కాల్ చేసి సమచారం అందిస్తే పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు. చిన్న పిల్లలు స్కూల్స్ సమయం పూర్తి అయ్యక వారి కదలికల పై తల్లిదండ్రులు నిఘా పెట్టాల్సిన అవసరము ఉందని అన్నారు.





## కుక్క కాటుకు యువకుడు మృతి

**ఆర్మూర్, విశాల భారతి:**నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రనికి చెందిన బొడ్డు మహేష్(36)కుక్క కాటుకు గురై శుక్రవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం లక్కంపల్లి శివారు లోని స్మార్ట్ ఆగ్రో ఫుడ్ పార్క్ (సెజ్) లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న మహేష్ కి ఈనెల 10తేదీన రాత్రి విధుల్లో ఉన్న సమయంలో కుక్క అతడి ముక్కు పై దాడి చేసింది. దీంతో తీవ్ర గాయాలపాలై నందిపేట్ పి హెచ్ సి లో టీకాలు వేయించుకున్నాడు. తిరిగి యధావిధిగా డ్యూటీకి వెళ్తున్నాడు. గురువారం రాత్రి డ్యూటీలో ఉండగా తీవ్ర అనారోగ్యానికి గురవడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి జిజిహెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు. మహేష్ మృతి చెందడంతో కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి.

**న్యాయం చేయాలని మృతదేహంతో ధర్నా:**
మృతునికి న్యాయం చేయాలని బంధువులు ధర్నా నిర్వహించారు. స్మార్ట్ ఆగ్రో ఫుడ్ పార్క్ (సెజ్) ను వెంటనే మూసివేయాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం వలనే మృతుడు అకారణంగా కుక్క కాటుకు గురైన కానీ విధులకు రమ్మని వేధించారని బంధువులు ఆరోపించారు.






## ఆల్ ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మంచిర్యాల పట్టణ కేంద్రంలోని ఆల్ ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాల సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యతతో పాటు, తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలు చూపాలని అన్నారు. అనంతరం విద్యార్థుల ఆటపాటలు అతిధులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

- **చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**



**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండల వ్యాప్తంగా క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిల వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సీయోను ప్రార్ధన మందిరంలో పాస్టర్ కే.రత్నం బాబు ప్రసంగిస్తూ ప్రభువైన ఏసుక్రీస్తు కల్వరి శిలువలో తన రక్తం చిందించడం వల్ల సర్వమానవాళికి విమోచనం కలిగిందని పేర్కొన్నారు. ఈ ప్రార్థనలో అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరై ప్రార్థనలు చేశారు.



## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామల్లో నీటి ఎద్దడి నివారణ కోసం బోర్లు వేస్తున్నట్టు ఆ పార్టీ సీనియర్ నాయకులు కొలుగురి రాజు,ఆదరి రవీందర్ శుక్రవారం తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇందులో సామల లింగమూర్తి, డా. తిరుపతి, గోపాల రావు, సదనందం గౌడ్, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహం వద్ద స్టీల్ మెట్లు ఏర్పాటు చేయాలి

- **మున్సిపల్ కమిషనర్ కు వినతి**

**వనపర్తి, విశాల భారతి:**భారతరత్న , ప్రపంచ జ్ఞాని, డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్టీల్ మెట్లు, రైలింగ్ వర్క్స్ ఏర్పాటు చేయాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి .టి శ్యామ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో విగ్రహం వద్ద వచ్చేనెల అంబేద్కర్ జయంతి వేడుకలకు ముందుగానే మెట్లు, రైలింగ్ వర్క్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ మైస పూర్ణచందర్ వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఉన్నత అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా జనరల్ సెక్రటరీ గద్వాల ఆంజనేయులు, పలువురు ఉన్నారు.



## భక్తిశ్రద్ధలతో కార్మెల్ చర్చిలో గుడ్ ఫ్రైడే

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మందమర్రి పట్టణంలోని రోమన్ క్యాథలిక్ కార్మెల్ చర్చిలో ఫాదర్ జిజ్జో ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు చర్చికి వెళ్లి ప్రార్థనలతో భక్తిశ్రద్ధలతో 40 రోజుల పాటు లెంట్ డేస్ శ్రమ దినాలుగా ఉపవాసం ఉంటూ ఏసుక్రీస్తుని ఆరాధిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాదర్స్ జీజో, రెక్స్, జీన్సన్ రెక్టార్, దేవుని వాక్యాన్ని ధ్యానించారు. ఏసుక్రీస్తు పొందిన శ్రమలను గురించి తెలియజేస్తూ తమ కోసం చేసిన త్యాగం సిలువపై యేసు పలికిన ఏడు మాటలను వాక్యానుసారంగా వారు తెలియజేశారు. అనంతరం ఏసుక్రీస్తు వేషధారణలో సిలువను మోస్తూ గుడ్ ఫ్రైడే ఘట్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ జిజో, కార్మెల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర రెక్స్, ఫాదర్ జీన్సన్ రెక్టర్, సిస్టర్స్, బ్రదర్ సంఘస్తులు పాల్గొన్నారు.

## రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలో రంజాన్ నెలను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు జాకీర్ హుస్సేన్ బ్రదర్స్, ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసారు. ముందుగా ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లింలు, యువకులు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.



# లెజెండ్ చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రం

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కలిసి మూడు బ్లాక్ బస్టర్స్ అందించారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రం బ్యానర్‌లపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి నిర్మించిన 'లెజెండ్' రీ-రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ లెజెండ్ బ్లాక్ బస్టర్ 10 ఇయర్స్ వేడుకలని ఘనంగా నిర్వహించారు.లెజెండ్ బ్లాక్ బస్టర్ 10 ఇయర్స్ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లో ఆయన ప్రతిరూపంగా నిలిపిన దైవాంశ సంభూతుడు, కారణజన్ముడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, నా గురువు, నా దైవం, నా కన్నతండ్రికి పాదాభివందనం తెలియజేస్తున్నాను. ఈ వేడుకు సినిమా విడుదలకు ముందు జరుపుకునే పండగలాంటి అనుభూతిని ఇస్తుంది. ఎల్లుండి ఈ సినిమా రీరిలీజ్ అవుతుంది. మళ్ళీ వందరోజుల పండగ జరుపుకుంటాం. నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి గారికి శుభాకాంక్షలు అభిమానులకు, తోటికళాకారులకు అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. మంచి ఉద్దేశంతో సినిమాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతో గొప్పగా ఆదరిస్తారు. వెన్నుతట్టి ఇంకా ఇలాంటి మంచి సినిమాలు చేయాలని ప్రోత్సహిస్తారు. తెలుగు సినిమాల ప్రభావం యావత్ దేశానికి పాకిందంటే దాని ప్రభావం ఎంత వుందో కళ్ళముందు కనిపిస్తోంది. సినిమా రికార్డులు నాకు కొత్త కాదు. రికార్డులు సృష్టించాలన్నా నేనే. వాటిని తిరగరాయాలన్నా నేనే. నా దర్శకులు, కథ ఎంపిక, తోటి నటులు, సాంకేతిక నిపుణులు మీద నాకు గట్టి నమ్మకం. సమరసింహా రెడ్డి 30 కేంద్రాలలో సిల్వర్ జుబ్లీ చేసుకొని దేశంలో కొత్త రికార్డులు సృష్టించింది. 105 కేంద్రాలలో వందరోజులు ఆడిన సినిమా నరసింహ నాయుడు. 400 రోజులు నాలుగు ఆటలతో రెండు కేంద్రాలలో ఆడి ఇండస్ట్రీలో ఆల్ టైం రికార్డ్ గా నిలిచిన సినిమా లెజెండ్. లెజెండ్ లో మహిళలు ఉద్దేశించి ఇచ్చిన అద్భుతమైన సందేశం వుంది. ఇటివలే వచ్చిన నేలకొండ భగవంత్ కేసరిలో కూడా చాలా చక్కని సందేశం ఇచ్చాం. కళామతల్లి, నా తల్లితండ్రుల, అభిమానుల ఆశీస్సులు వుండబట్టే ఇలాంటి మంచి సినిమాలు చేయగలుతున్నానని భావిస్తున్నాను. చలన చిత్ర పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచిపోయిన చిత్రాల్లో చెప్పకోదగ్గ సినిమా లెజండ్. సింహ, లెజెండ్, అఖండ, నేలకొండ భగవంత్ కేసరి...ఈ చిత్రాలన్నీ తృప్తిని ఇవ్వడంతో పాటు ఇంకా మంచి సినిమాలు చేయాలనే కసి పెంచాయి. 2014 ఎలక్షన్స్ కి ముందు లెజెండ్ విడుదలైయింది. దాని ప్రభావం ఎన్నికలపై ఎంత వుందో మనకి తెలుసు. మళ్ళీ ఎన్నికలు రాబోతున్నాయి. యాదృచ్ఛికంగా సినిమా మళ్ళీ విడుదల కాబోతుంది. సినిమా ఎంత ప్రభావం వుంటుందో రేపు ఎన్నికల్లో చూడబోతున్నారు. జయం మనదే. దర్శకులు బోయపాటి గారు, నేను ఒక సినిమా చేస్తున్నపుడు మరో సినిమా గురించి అలోచించము. రేపు జరబోయే సినిమా గురించి కూడా మాట్లాడుకోం. మేము మాటల మనుషులం కాదు. చేసి చూపిస్తాం. మా ఆలోచనలు ఒకటే. రామ్ ప్రసాద్ గారు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. దేవిశ్రీ ప్రసాద్ ఆణిముత్యాలు లాంటి పాటలు సమకూర్చారు. సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పని చేశారు. సోనాల్ చౌహాన్ అందం అభినయంతో ఆకట్టుకున్నారు. అలాగే రాధిక ఆప్టే గారు కూడా చక్కని అభినయం కనబరిచారు. జగపతి బాబు గారు తన పాత్రలో చాలా అద్భుతంగా రాణించారు. లెజెండ్ ని అప్పడు అంత విజయం చేసినందుకు, రేపు చేయబోతునందుకు అభిమానులకు, ప్రేక్షకులకు, తెలుగు చిత్ర పరిశ్రమకు ధన్యవాదాలు" తెలిపారు.




# ప్రతినిధి 2 టీజర్ లాంఛ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి

హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ చిత్రం ప్రతినిధి 2. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తాపు దర్శకత్వం రూపొందిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్‌లపై కుమార్‌రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రతినిధి సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీ అయిన 'ప్రతినిధి 2' టీజర్ మెగాస్టార్ చిరంజీవి ఈరోజులాంచ్ చేశారు. హీరో ఒక టీవీ ఛానెల్‌లో పనిచేసే నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్. ఒక అగ్ర రాజకీయ నాయకుడు ఇచ్చిన ఇంటర్వ్యూలో, అతను రాష్ట్రం యొక్క అప్పుల గురించి ఆరా తీయగా, 5 లక్షల కోట్లు సమాధానం ఇస్తాడు నాయకుడు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితే అప్పులు తీరుతాయని రాజకీయ నాయకుడు చెప్పగా.. అప్పుడు హీరో.. రాష్ట్రంలో నిజంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని ప్రశ్నిస్తాడు. చివరి ఎపిసోడ్‌లో హీరో ప్రజలను ఓట్లు వేయమని, లేకుంటే దేశం విడిచి వెళ్లమని హెచ్చరించడం ఆలోచన రేకెత్తిస్తుంది. టీజర్ లో సచిన్ ఖేడేకర్, రఘు బాబు, జిషు సేన్‌గుప్తా, ఉదయ భాను, అజయ్ గోష్, శ్రీ ఇతర ప్రముఖ పాత్రలను కూడా పరిచయం చేశారు. నాని చమిడిశెట్టి కెమెరా పనితనం నీట్ గా ఉంది, యువ సంచలనం మహతి స్వర సాగర్ తన అద్భుతమైన స్కోర్‌తో కథనానికి బలం చేకూర్చారు. రవితేజ గిరిజాల ఎడిటర్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ప్రొడక్షన్ డిజైన్ గ్రాండ్ గా వుంది.

# మెకానిక్ రాకీ ఫస్ట్ లుక్ వైరల్



'గామి' సక్సెస్‌తో దూసుకుపోతున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ ఈరోజు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా, అతని మైల్ స్టోన్ #VS10 మూవీ మేకర్స్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కొత్త దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది.ఈ చిత్రానికి 'మెకానిక్ రాకీ' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్ ని క్రియేటివ్ గా డిజైన్ చేసారు. పోస్టర్ లో రాకీగా విశ్వక్ ఇమేజ్ ని మనం చూడవచ్చు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ మాస్ ను పవర్ ఫుల్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. అతను చేతిలో పెద్ద రెంచ్‌తో సిగరెట్ తాగుతూ కొంటె చూపుతో కనిపించారు. లైట్ గడ్డంతో, స్టైలిష్ దుస్తులను ధరించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో మెకానిక్ షెడ్‌ని మనం చూడవచ్చు. టైటిల్ లోగో, ఫస్ట్ లుక్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకున్నాయి. కామెడీ,యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# బన్నీ మైనపు విగ్రహం కిరాక్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ప్రస్తుతం విదేశాల్లో కూడా మార్మోగిపోతోంది. ఇప్పటికే పుష్ప మూవీతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బన్నీ.. తాజాగా మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఫేమస్ టుస్సాడ్స్ మ్యూజియంలో అల్లు అర్జున్ మైనపు విగ్రహ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. మార్చి 28వ తేదీ రాత్రి జరిగిన బన్నీ విగ్రహ లాంఛింగ్ వీడియోను ఆయనే తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో దుబాయ్ వెళ్లిన విషయం తెలిసిందే. సూపర్ హిట్ మూవీ అలవైకుంఠపురంలో కాస్ట్యూమ్ తో పుష్ప తగ్గేదేలే మేనరిజంతో బన్నీ మైనపు విగ్రహం ఉండటం విశేషం. ఇక అల్లు అర్జున్.. తన మైనపు విగ్రహంతో సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తగ్గేదేలే అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన షేర్ చేసిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి ఇక ఫోటోల్లో బన్నీకి, ఆయన మైనపు విగ్రహానికి ఏ మాత్రం కూడా తేడా లేదు. డ్రెస్సింగ్, గడ్డం, జుట్టు అంతా ఒకేలా ఉన్నాయి. దీంతో ఫ్యాన్స్ షాక్ అయిపోతున్నారు. తగ్గేదేలే హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ చేస్తున్నారు. పలువురు సెలబ్రిటీలు అల్లు అర్జున్ కు విషెస్ చెబుతూ కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేస్తున్నారు. అయితే మైనపు విగ్రహం లాంఛ్ సమయంలో బన్నీ కుమార్తె అల్లు అర్హ సందడి మామూలుగా లేదు. తన తండ్రి విగ్రహం పక్కన నిల్చుని తగ్గేదేలే అంటూ స్టిల్ ఇచ్చింది అర్హ. ఆ తర్వాత పుష్ప హుక్ స్టెప్ వేసి అందరినీ మెస్మరైజ్ చేసింది. ప్రస్తుతం అర్హ క్యూట్ డ్యాన్స్ వీడియోస్ కూడా వైరల్ గా మారుతున్నాయి. ఇక బన్నీ తన విగ్రహ ఆవిష్కరణకు ముందు కూడా పోస్ట్ పెట్టారు. ప్రతి నటుడికి మైల్ స్టోన్ మూమెంట్ అంటూ రాసుకొచ్చారు. బన్నీ మైనపు విగ్రహ తయారీకి నాలుగు నెలల సమయం పట్టినట్లు తెలుస్తోంది. A ఇప్పటికే ప్రపంచంలోని వివిధ నగరాల్లో ఉన్న మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియాల్లో మన తెలుగు హీరోలు ప్రభాస్, మహేష్ బాబు మైనపు విగ్రహాలు ఉన్నాయి. అయితే వారిద్దరి విగ్రహాలు లండన్ మ్యూజియంలో ఉండగా.. బన్నీది దుబాయ్ లో ఆవిష్కరించారు. ఇటీవల కాజల్ విగ్రహం కూడా ఏర్పాటు చేశారు. దక్షిణాది తొలి నటిగా కాజల్ రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప 2 తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో కూడా ఒక ప్రాజెక్టు చేయనున్న బన్నీ మధ్యలో త్రివిక్రమ్ తో కూడా ఒక సినిమా చేయాలి అనే ఆలోచనలో ఉన్నారు. అట్లీ తో కూడా చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే.



# టిల్లు స్క్వేర్ వంద కోట్లు వసూలు చేస్తుంది

**సూర్యదేవర నాగవంశీ**

2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్ గా రూపొందిన చిత్రం 'టిల్లు స్క్వేర్'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. భారీ అంచనాలతో 'టిల్లు స్క్వేర్' సినిమా నేడు(మార్చి 29) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తూ మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ తెచ్చుకున్న ఈ సినిమా సంచలన వసూళ్ల దిశగా దూసుకుపోతోంది. ఈ విజయానందంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం తమ సంతోషాన్ని ప్రేక్షకులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. " ముందుగా నేను నిర్మాత నాగవంశీ గారికి, చినబాబు గారికి, త్రివిక్రమ్ గారికి థాంక్స్ చెప్పాలి. నన్ను నమ్మి, ఇలాంటి సబ్జెక్టుని నమ్మి, మంచి బడ్జెట్ తో 'డీజీ టిల్లు' చిత్రాన్ని రూపొందించారు. ఆ సినిమా ఘన విజయం సాధించింది. ఆ తర్వాత సీక్వెల్ అవకాశం కూడా ఇచ్చారు. టిల్లు స్క్వేర్ కి థియేటర్లలో మంచి స్పందన లభిస్తుండటం ఆనందం కలిగిస్తోంది. విడుదలకు ముందే ఈ సినిమా అదిరిపోతుంది అని నాకు తెలుసు. కానీ విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి ఆ మాట వినాలని ఆగాను. ఇప్పుడు చెబుతున్నాను ఈ సినిమా అదిరిపోయింది. దీనికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు." అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "ఈ సినిమా వంద కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందనే నమ్మకం ఉంది. సినిమాకి మంచి టాక్ వస్తోంది. మార్నింగ్ షోకి, మ్యాట్నీకి వసూళ్లలో గ్రోత్ కనిపిస్తుంది. ఉగాది, రంజాన్ పండగలు, వేసవి సెలవులు ఉండటంతో ఈ సినిమా వంద కోట్లు వసూలు చేస్తుందనేని నమ్ముతున్నాను." అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ శంకర్, రవి ఆంథోనీ, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.



# 'G2' భుజ్ షూట్ లో బనితా సంధు

అడివి శేష్ 'G2' చిత్రంలో బనితా సంధు హీరోయిన్ కనిపించనుంది. ఈ చిత్రం అద్భుతమైన యాక్షన్‌గా ఉంటుంది, ఇది బనితాకు మొదటి పాన్ ఇండియా చిత్రం. ఇంతకుముందు అక్టోబర్, సర్దార్ ఉదం, తమిళ చిత్రం ఆదిత్య వర్మ వంటి చిత్రాలలో నటించింది బనిత. గుజరాత్‌లోని భుజ్ లో జరుగుతున్న 'G2' షూటింగ్ లో బనితా సంధు ఈ రోజు జాయిన్ అయ్యింది. ఈ షెడ్యూల్ లో అడివి శేష్, బనిత పై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్, బనితా సంధు తెరపై గొప్ప కెమిస్ట్రీని పంచుకోబోతున్నారు. ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఇంతకుముందు ఈ చిత్రం గురించి బనిత మాట్లాడుతూ.. G2 లో భాగం కావడం తనకు క్రియేటివ్ గా గొప్ప ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సినిమాలో ఆమె పాత్ర ఇంతకు ముందు చేయని విధంగా చాలా కొత్తగా ఉంటుంది. జి2లో ఇమ్రాన్ హష్మీ కూడా చాలా ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. 2018లో వచ్చిన గూఢచారి చిత్రానికి హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెల్ గా ఆరేళ్ల తర్వాత మళ్లీ సెల్యులాయిడ్‌లోకి వస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్నారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.